ఉపాధి హామీ ఏపీఓను సస్పెండ్ చేయాలి : సిపిఐ డిమాండ్

విశాలాంధ్ర-బొబ్బిలి: మండల పరిధిలో ఉన దిబ్బగుడ్డివలస గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఉపాధి కూలీల నుండి అక్రమంగా డబ్బులు వసూలు చేసిన గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీదేవి పై సంబంధిత శాఖ అధికారులు సమగ్ర విచారణ చేపట్టి. అక్రమ వసూళ్లకు సూత్రధారి అయిన ఏపీఓ, టెక్నికల్ అసిస్టెంట్లను విధుల నుండి తక్షణమే తొలగించి జాబ్‌కార్డ్ లబ్దిదారుల నుండి అక్రమంగా వసూలు చేసిన సొమ్మును తిరిగి రికవరీ చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ కార్యదర్శి ఒమ్మి రమణ మాట్లాడుతూ జాబ్ కార్డ్ కోసం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీల నుండి రూ. 500 లు చొప్పున వసూలు చేపిస్తున్న ఏపీవో. టెక్నికల్ అసిస్టెంట్ లపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. గతంలో పలుమార్లు ఎంపీడీవోకి, సంబంధిత అధికారులకు ఉపాధి హామీ పనుల్లో జరుగుతున్న అక్రమాలపై వినతిపత్రాలు. నిరసన కార్యక్రమాలు చేపట్టామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. దిబ్బగుడ్డివలస పంచాయతీల్లో పెద్దఎత్తున అవినీతికి పాల్పడు తున్నా సంబంధిత శాఖ అధికారులు చర్యలు చేపట్టకపోవడం దుర్మార్గమన్నారు. వేతనదారులు తమకు జరిగిన అన్యాయాన్ని పంచాయతీ కార్యాలయంలో దర్యాప్తు చేయడానికి సెక్రెటరీ తప్పు పట్టడం నా పర్మిషన్ లేనిదే మీటింగ్ పెట్టడం ఏంటి అని దురుసుగా మాట్లాడటం మానుకోవాలని అన్నారు. పంచాయతీ కార్యాలయం గ్రామ పంచాయతీ కార్యదర్శి సొంత జాగీర్ కాదని సందర్భంగా హెచ్చరించారు. లబ్ధిదారులు చేస్తున్న పనికి వారం బిల్లులు చెల్లించే విషయంలో కూడా 100. నుండి 200 రూపాయల వరకు మేట్లు ద్వారా అవినీతిదందా కొనసాగుతుందనీ సిపిఐ గతంలోనే అధికారులకు తెలియజేసిందని తెలిపారు. ఏదో మొక్కుబడిగా ఫీల్డ్ అసిస్టెంట్ ను సస్పెండ్ చేయడం కాదని ఆమెను పూర్తిగా విధుల నుండి రిమూవ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న మాట్లాడుతూ ఎంపీడీవో అధికారు ల పర్యవేక్షణ లోపం వలన ఇలాంటి అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపించారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మండంగి. ఎండు దొర. ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బి రవికుమార్. సిపిఐ మండల నాయకులు ఆర్ నాగమ్మ. డిహెచ్పిఎస్ నియోజకవర్గ కార్యదర్శి గర్భాపు . రమేష్. ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకులు అరసాడ బాలరాజు. జీరా కన్నయ్య శీను శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 3483.500 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోళ్ళు

సంయుక్త కలెక్టర్ మయూర్ అశోక్

విశాలాంధ్ర-విజయనగరం: ఏపీ మార్క్ఫెడ్ ద్వారా జిల్లాలో ఇంతవరకు 3483.500 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోళ్ళు కొనుగోళ్ళు జరిగిందని సంయుక్త కలెక్టర్ మయూర్ అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలకు గిట్టుబాటు ధర 1962 కల్పించడం వలన రైతులంతా కొనుగోలు కేంద్రాలకు విచ్చేసి తమ పంటను సంతోషంగా విక్రయిస్తున్నారని అన్నారు. జిల్లాలో రబీ సీజన్ లో 59149 హెక్టార్లలో సాగుచేయగా ఈ విస్తీర్ణంలో సుమరుగ 207109 మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చిందని అన్నారు. రైతులు అమ్మిన పంటకు వారం రోజుల్లో నేరుగ రైతుల ఖాతాలోకి గిట్టుబాటు ధరను చెల్లింపు జరుగుతున్నందుకు మిగిలిన రైతులు కూడా వారి పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మంచి ధరను పొందాలని కోరారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్: ట్రాఫిక్ పే అవగాహన కలిగి ఉండడంతో పాటు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధన తప్పక పాటించాలని వన్ టౌన్ సిఐ బి.వెంకటరావు తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం వన్ టౌన్ పోలీసులు గంట స్థంభం వద్ద వాహనదారులకు, ప్రజలకు హెల్మెట్ ధారణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఎస్ఐ అశోక్ కుమార్, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కోళ్ల సారథ్యంలో మహానాడుకు తరలిన టీడీపీ శ్రేణులు

వేపాడకు రెండుబస్సులు, ఐదు కార్లు ఏర్పాటు

విశాలాంధ్ర-వేపాడ : శృంగవరపుకోట తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి సారథ్యంలో రాజమండ్రిలో జరుగుతున్న మహానాడుకు మండల టీడీపీ శ్రేణులు శనివారం ఉదయం తరలి వెళ్లాయి. మండల టీడీపీ ఉపాధ్య క్షులు పోతల వెంకటరమణ, మండలపార్టీ కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి ల నేతృత్వంలో మాజీ ఎమ్మెల్యే కోళ్ల ఏర్పాటు చేసిన రెండు బస్సుల్లో అలాగే పార్టీ శ్రేణులు ఐదు కార్లలో రాజమహేంద్ర వరంలో జరగబోయే మహానాడుకు ఉత్సాహంగా తరలి వెళ్లాయి. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కోళ్లను ఎమ్మెల్యే గా గెలిపించడం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడును అందలం ఎక్కించడమే అందరి ధ్యేయంగా భావించాలని మండల పార్టీ నాయకులు పోతల వెంకటరమణ, కొట్యాడ రమణమూర్తిలు ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు కోరారు.

సీతం విద్యార్థినికి ధీరా ఫౌండేషన్

లాప్‌టాప్ బహుకరణ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సీతం ఇంజనీరింగ్ కాలేజ్ బీటెక్ ఫస్ట్ ఇయర్ విద్యార్థిని మండల త్రివేణి క్యాంపస్ లో అత్యధిక మార్కులు సాధించినందుకు అభినందిస్తూ ధీరా ఫౌండేషన్ అధినేత డాక్టర్ బొత్స సందీప్ సమకూర్చిన లాప్‌టాప్‌ను మాజీ ఎంపీ డాక్టర్ బొత్స ఝాన్సీలక్ష్మి విద్యార్థినికి అందజేశారు. కార్యక్రమంలో సీతం డైరెక్టర్ మజ్జి శశిభూషణరావు, సీతం ప్రిన్సిపాల్ డాక్టర్ రామ్మూర్తి, కళాశాల సిఎస్ఓ సత్యనారాయణ రెడ్‌క్రాస్ రాము పాల్గొన్నారు.

నందిగాంలో గడప గడపకు... కార్యక్రమం

విశాలాంధ్ర-తెర్లాం: బొబ్బిలి నియోజకవర్గం తెర్లాం మండలం నందిగాం గ్రామంలో శనివారం 2వ రోజు నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పాల్గొన్నారు. ఆయన వెంట సర్పంచులు, ఎంపీటీసీలు, వైసీపీ నాయకులు హాజరయ్యారు.

వాలంటరీ వ్యవస్థ దేశానికే ఆదర్శం...

విశాలాంధ్ర-గుర్ల: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన వాలంటరీ వ్యవస్థ దేశానికే ఆదర్శం అని ఎంపిపి ప్రతినిధి పొట్నూరు సన్యాసినాయుడు అన్నారు. వాలంటీర్లు వందన కార్యక్రమం లో భాగంగా శనివారం చింతలపేట, నడుపూరు, ఆనందపురం, గరికవలస సచివాలయంలో వాలంటీర్లకు సన్మానం చేసి అభినందనలు తెలియజేశారు. సేవా మిత్ర అవార్డులు ప్రదానంచేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులుగా పనిచేస్తున్న వాలంటీర్లకు అభినందనలు తెలిపారు. వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కెవి సూర్యనారాయణ రాజు మాట్లాడుతూ గాంధీజీ కలలగన్న గ్రామ స్వరాజ్యాన్ని తలపించే. గ్రామ సచివాలయం వ్యవస్థతోపాటు వాలంటరీ వ్యవస్థను ఏర్పాటుచేసి. ప్రభుత్వ పాలన ప్రజలు ముంగిటికీ తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కిందని ఆయన ఆశయాలను నెరవేర్చి గ్రామ వార్డు వాలంటీర్లు సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శీర అప్పలనాయుడు, బంగారునాయుడు, మణి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

టీడీపీ బలోపేతానికి విరాళం

అందజేసిన మాజీ ఎంపీపీ కంది

విశాలాంధ్ర-డెంకాడ: తెలుగువాడి ఆత్మగౌరవం అన్న నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించబడిన మహానాడు ప్రాంగణం వద్ద టీడీపీ బలోపేతం కోసం టిడిపి జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడు కి 5,01,116 (ఐదు లక్షల వెయ్యి నూట పదహారు రూపాయలు) విరాళం అందజేసిన నెల్లిమర్ల నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపిపి కంది చంద్ర శేఖర రావు, తదితర్లు పాల్గొన్నారు.

నందిగాంలో గడప గడపకు ...

విశాలాంధ్ర-భోగాపురం: సంక్షేమ, అభివృద్ధి పథకాలను పారదర్శకంగా సంతృప్త స్థాయిలో ప్రజల గడప వద్దకే చేరవేస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని ప్రజానీకం నిండు మనసుతో ఆశీర్వదిస్తోందని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. శనివారం నందిగాంలో గడప గడపకులో ఎమ్మెల్యే మాట్లాడుతూ నందిగాం పంచాయతీ లో ఒక్కరు కూడా సమస్యలు ఉన్నాయని చెప్పలేదని తెలుపుతూ సర్పంచ్ మురళీమోహన్ ను అభినందించారు. నెల్లిమర్ల నియోజకవర్గ పరిశీలకులు అందవరపు సూరిబాబు తో కలిసి ఎమ్మెల్యే బడ్డుకొండ జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి, సర్పంచ్ గేరే మురళీమోహన్, పడాల భాను ప్రకాష్, పడాల శ్రీనివాసరావు, బైరెడ్డి ఎర్రఅప్పల నారాయణ, సుందర హరీష్, డైరెక్టర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గంజాయి అక్రమ రవాణా నివారణకు వాహన తనిఖీలు

స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో సీఐ ఎస్.ధర్మారావు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: మండలంలోని బొడ్డవర-తాటిపూడి ప్రధాన రహదారిలో ఐతన్నపాలెం జంక్షన్ వద్ద స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.ధర్మారావు ఆధ్వర్యంలో సిబ్బంది శనివారం విస్తృతంగా వాహన తనికీలు చేపట్టారు. ఈ సందర్భంగా సెబ్ సీఐ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల నుండి గంజాయి వంటి మత్తుపదార్థాలు ఎస్.కోట, విజయ నగరం వైపు వస్తున్నట్లు ముందస్తు సమాచారం రావడంతో ఇటుగా వచ్చే వాహనాలను ఆపి క్షుణ్ణంగా తనికీ చేసామని చెప్పారు. ఇటీవల కాలంలో నిషేదిత గంజాయి, ఎప్పటికప్పుడు ప్రధాన రహదారిలోని పలు జంక్షన్లలో ఆకస్మికంగా వాహన తనికీలు, అనుమానిత వ్యక్తుల తనిఖీ చేపట్టినట్లు సీఐ ధర్మారావు వెల్లడించారు. ఇక ప్రజలు ఎవరైనా గంజాయి, నాటుసారా వంటివి అక్రమ రవాణా జరుగుతున్నట్లు తెలిసినట్టయితే సెబ్‌టోల్ ఫ్రీ నెంబరు 14500 సమాచారం అందించాలని కోరారు. అనంతరం మండలంలోని దబ్బగుంట గ్రామంలో మాదక ద్రవ్యాలు, సారాయి వంటి మత్తుపదార్థాలు తీసుకోవడం వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సెబ్ ఎస్.ఐ ఎన్. రమ్యశ్రీ, డీటీఎఫ్ ఎస్.ఐ (విజయనగరం) ఎండీ ఇబ్రహీం, సెబ్ కానిస్టేబుళ్లు షేక్ సత్తార్, బి.రాము, పి.కూర్మారావు పాల్గొన్నారు.

నేత్రదానంపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-గరివిడి : మండలం లో లిగడబ వలసలి గ్రామం ఉపాధి హామీ వేతనదారులు సుమారు 90మందితో చెరువు పనులు జరుగుతున్న స్థలంలో నేత్ర, అవయవ దానం చేయుటలో ఆవశ్యకత పై మానవీయత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు గోవిందరాజులు అవగాహన కల్పించగా, మేము కూడా ఈ క్రతువులో భాగస్వాములు అవుతామని, మనిషి మరణాంతరం విలువైన అవయవాలు మట్టి పాలు కాకుండా ఇంకొక 13 మంది జీవితాలులో వెలుగులు, ఆనందాలు మరియు వారి ఆయుష్షు పెంచుటకు తోడ్పడతామని, ముఖ్యంగా ఈ కార్యక్రమముకు ఉన్న అపోహలు వీడి, దీన్ని ఒక సామాజిక బాధ్యతగా తీసుకొని ఈ మహా ఉద్యమంలో భాగ స్వామ్యంయి మా బాధ్యతగా మా కుటుంబ సభ్యులకు తెలియజేస్తూ సహకరిస్తామని వాగ్దాం చేశారు. ఇందులో ఎన్ఆర్ఇజిఎస్ వేతన దారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల చెంతకే సేవలందిస్తున్న

వీసీబీ అభివృద్ధికి సహకరించండి : ఛైర్మన్ రాఘవేంద్రరావు

విశాలాంధ్ర-బొబ్బిలి: గ్రామీణ పట్టణ ప్రజలకు విశేష సేవలు అందిస్తున్న విశాఖ కోఆపరేటివ్ బ్యాంక్ అభివృద్ధికి బ్యాంకు ఖాతాదారులు మంచి ఖాతాదారులను పరిచయం చేసి బ్యాంక్ అభివృద్ధికి సహకరించాలని ది విశాఖ కోఆపరేటివ్ బ్యాంక్(వీసీబీ) చైర్మన్ చలసాని రాఘవేందర్రావు పిలుపునిచ్చారు. శనివారం పట్టణం కళాభారతి ఆడిటోరియంలో బ్యాంక్ మేనేజర్ పి సురేష్ కుమార్ పట్నాయక్ అధ్యక్షతన బొబ్బిలి బ్రాంచ్ సభ్యులు మహాసభ ఏర్పాటు చేశారు. ముందుగా 18 మంది బ్యాంకు ఖాతాదారులు మృతికి ఐదు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. అనంతరం మహాసభకు ముఖ్యఅతిథిగా వీసీబీ చైర్మన్ చలసాని రాఘవేందర్రావు మాట్లాడుతూ గ్రామీణ పేద మధ్యతరగతి సన్నకారు రైతులకు, చిరు వ్యాపారుల సంక్షేమం కోసం విశాఖ కోపరేటివ్ బ్యాంకు తక్కువ శాతం వడ్డీలకు రుణాల మంజూరు చేస్తూ , బ్యాంకులో డిపాజిట్ దారులకు ఎక్కువ శాతం వడ్డీలు అందిస్తూ బ్యాంకు వ్యాపారానికే పరిమితం కాకుండా అనేక సంక్షేమ పథకాలను ఖాతాదారులకు అందిస్తున్న ఏకైక బ్యాంకు విశాఖ కో-ఆపరేటివ్ బ్యాంక్ అని బ్యాంకు సేవలను సద్వినియోగంచేసుకోవాలని కోరారు. జాతీయ బ్యాంకులు పేద మధ్యతరగతి గ్రామీణ రైతులు చిరు వ్యాపారాలకు అందించలేని సేవలను వీసీబీ అందిస్తుండగా రుణాల మంజూరులో అనేక నిబంధనలను విధిస్తూ మరోవైపు అధిక మొత్తంలో పన్నులు విధిస్తుందని అన్నారు. విశాఖ కోఆపరేటివ్ బ్యాంకు ద్వారా రుణాలు పొందిన చిరు వ్యాపారులు రైతులు శత శాతం రుణాలు తిరిగి చెల్లిస్తుండగా సమాజంలో పలుకుబడి కలిగిన వ్యక్తులు కొంతమంది మోసపూరితంగా బ్యాంకు అప్పులను తీర్చకుండా అనేక అడ్డంకులు సృష్టిస్తున్న బొబ్బిలి పట్టణానికి చెందిన ఆబోతుల రాజా రత్నం నాయుడు నుండి ముక్కు పిండి వసూలు చేస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం బ్యాంకులో సీనియర్ సిటిజనులను బ్యాంక్ చైర్మన్ రాఘవేంద్రరావుచే పలువురు ఖాతాదారులను సన్మానించారు. మహాసభలో విశాఖ కోఆపరేటివ్ బ్యాంక్ బొబ్బిలి బ్రాంచ్ బ్యాంక్ డైరెక్టర్ ప్రముఖ న్యాయవాది కందాపు ప్రసాదరావు, జోనల్ మేనేజర్ జి రమణమూర్తి, రామకృష్ణ పాల్గొన్నారు.

లాభాపేక్షా ఆశించని సేవకులుగా వాలంటీర్లు

వాలంటీర్ల అభినందన సభలో ఎమ్మెల్సీ రఘురాజు

విశాలాంధ్ర-జామి: ఎటువంటి లాభాపేక్ష లేకుండా సేవే పరమావధిగా భావించి రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులకు అంద జేయడంలో నిరంతరం కృషిచేస్తున్న వాలంటీర్లు సేవలను ప్రతి ఒక్కరూ అభినందించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అన్నారు. శనివారం మండలంలోని కలగాడ సచివాలయం పరిధిలోని కలగాడ, సిరికిపాలెం పంచాయతీలకు చెందిన వాలంటీర్లను అభినందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ ముందుగా మాట్లాడుతూ వాలంటీర్ వ్యవస్థ నేడు దేశానికి ఆదర్శంగా మారిందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా ఈ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అవినీతి లేని పాలనలో ఈ వాలంటీర్ వ్యవస్థ ఎంతో ఉపయోగపడింది అన్నారు. ఈ అభినందన కార్యక్రమంలో జడ్పిటిసి గొర్లె సరయు, ఎంపీపీ ఎస్ అరుణ, మండల వైసీపీ కన్వీనర్ గొర్లె రవి కుమార్, శిరికిపాలెం సర్పంచ్ గుడివాడ రాజేశ్వరరావు, ఎంపీడీవో ఎం. సతీష్, స్థానిక సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

పబ్లికేషన్
మహారాజశ్రీ బొబ్బిలి సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి దివ్యసముఖమునకు
F.D.I.A 5/2021 IN O.S. 84/2007

బిట్వీన్:
బొంతలకోటి చిట్టిమ్మ వగైరాలు
ఎండ్: ... పిటిషనర్లు/వాదులు
తప్పెట రాముదమ్మ వగైరాలు
.... రెస్పాండెంట్లు/ప్రతివాదులు

R3 NCS Sugars Limited, Rept by its Director Narayanam Srinivasa Rao S/o. Narayanam Narasimha Murthy, aged 50 years, r/at Latchayyapeta village, seethanagaram mandalam, parvathipuram manyam (D)

పై నెంబరు ఎఫ్.డి.ఐ.ఎ పిటిషనులో వాటాలు కోరే నిమిత్తం సదరు పిటిషను దాఖలు చేసియున్నాము. సదరు ఎఫ్.డి.ఐ.ఎ. పిటిషను తే.16-06-2023దికి వాయిదా అయియున్నది. సదరు వాయిదా దినము మీరు స్వయంగా గాని పకీలు ద్వారా గాని పై కోర్టులో ఉదయం 10-30 గం॥లకు శ్రీ కోర్టు వారి యెదుట హాజరై మీ యొక్క వాదన దాఖలు చేసుకోగలరు. లేని యెడల మీ పరోక్షమున సదరు పిటిషనులో తీర్మానించబడునని యిందుమూలంగా తెలియజేయడమైనది.

జై ఆర్డర్

బొబ్బిలి
తేది: 22-05-2023

కె.ప్రసాదరావు,
పిటిషనర్లు/వాదుల తరపు అడ్వకేట్,
బొబ్బిలి

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ఈ నెల 31న జరుగు రాష్ట్ర ప్రచార జాతాను జయప్రదం చేయాలని సిఐటియు పార్వతీపురం మన్యం జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ కార్మికులను కోరారు. శనివారం మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ (ఆప్కాస్) సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, మున్సిపల్ ఉద్యోగులకు సిపిఎస్ రద్దు చేయాలని,పాత పెన్షన్ ఇవ్వాలని,సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, 010 ద్వారా జీతాలు ఇవ్వాలని, కాంట్రాక్ట్ ఉద్యోగాలు పర్మినెంట్ చేయాలని, సిపిఎస్ రద్దు చేయాలని, ఈనెల 31వతేదీ నుండి జూన్ 9 వరకు జరిగే రాష్ట్ర ప్రచార జాతాలు జయప్రదం చేయాలని కోరారు. ఇందులో భాగంగా 31వ తేదీన జరుగు పార్వతీపురం జాతకు ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కే.ఉమామహేశ్వరరావు పాల్గొంటున్నారని అన్నారు. కార్యక్రమంలో నాగవంశం శంకరరావు, చీపురుపల్లి సింహాచలం, గంట్రేడి గంగయ్యలు, మామిడి శివ, రాజేష్ మంగళగిరి శ్రీను, మామిడి మజ్జి అప్పారావు, సుజాత,లక్ష్మి,గంట్రేడి గంగరాజు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందించడంలో వాలంటరీల కీలకపాత్ర

ఎంపీపీ శెట్టి శ్యామల



విశాలాంధ్ర-కొమరాడ: సంక్షేమ పథకాలు అందించడంలో వాలంటరీల కీలక పాత్ర ఎంపీపీ శెట్టి శ్యామల రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకి అందించడంలో గ్రామ వాలంటీర్ దే కీలక పాత్రని శనివారం కొమరాడ మండల కేంద్రం వద్ద వాలంటీర్లకు వందనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీపీ శెట్టి శ్యామల జడ్పిటిసి సభ్యురాలు ద్వారపురెడ్డి లక్ష్మి ఈ సందర్భంగా మాట్లాడుతూ వాలంటరీలకి వందనం కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని గ్రామ వాలంటరీ సేవా రత్న సేవా మిత్రా సేవ వజ్రా అవార్డులు అందించడం చాలా గర్వకారంగా ఉందని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ ద్వారపురెడ్డి జనార్ధన రెండవ వైష్ ఎంపీపీ సత్తిబాబు కొమరాడ పి ఎస్ సి ఎస్ అధ్యక్షులు ఎం సురపు నాయుడు సీనియర్ నాయకులు శెట్టి మధుసూదన్ రావు ఎం సింహాచలం నాయుడు సర్పంచులు ఎంపిటిసిలు కార్యకర్తలు పాల్గొన్నారు.

108 సిబ్బందికి శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-బెలగాం: పార్వతీపురం జిల్లా ఆసుపత్రి ఆవరణలో 108 సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించటం జరిగింది. ఎఈఎంఎస్ 108 సంస్థలో పనిచేస్తున్న 108 ఈఎంటి సిబ్బందికి నూతన పోకడలకు అనుగుణంగా జిల్లా ఎఈఎంఎస్ మేనేజర్ ఎస్. మన్మధనాయుడు సమక్షంలో పార్వతీపురం, పాలకొండ రెండు డివిజన్ ల ఓఈలు గిరిబాబు, విజయకుమార్ ల పర్యవేక్షణలో ఒజెటి అలుబిల్లి శ్రీనివాసరావు శిక్షణ తరగతులు నిర్వహించారు. 12సం లోపు పిల్లలు ఆరోగ్య సమస్యలు, వాటి నివారణ, అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తులకు సిపిఆర్ చేయు విధానం, 108 అంబులెన్స్ లో ఉండే పరికరాలు, మందులు ఉపయోగం గురించి శిక్షణ, సమీక్ష తరగతులు నిర్వహించారు. ఈ తరగతులకు రెండు డివిజన్ల నుండి ఈఎంటిఎస్ 24 మంది సభ్యులు పాల్గొన్నారు.

ఐటిడిఏ పిఓ సుడిగాలి పర్యటన

ఏరియా ఆసుపత్రి పనితీరు మెరుగు పడాలి

విద్యార్థులపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి : ఐటీడీఏ పీఓ

సాలూరు రూరల్/టౌన్/పాచిపెంట: సాలూరు ఏరియా ఆసుపత్రి పనితీరు మెరుగు పడాలని జాయింట్ కలెక్టర్ మరియు పార్వతీపురం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్ ఆదేశించారు. శనివారం సాలూరు మండలంలో పర్యటించిన విష్ణు చరణ్ ఏరియా ఆసుపత్రి, బంగారపేట కాలనీలో మలేరియా స్ప్రేయింగ్ ను, కొత్తవలస గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి తప్పిన విద్యార్థులకు ఇస్తున్న తర్ఫీదును పరిశీలించారు. ఏరియా ఆసుపత్రి సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని ఆయన ఆదేశించారు. సిబ్బంది విధులు నిర్వహణ పట్ల ఆరోపణలు వస్తున్నాయని ఆయన చెప్పారు. విధులను చిత్తశుద్ధితో, అంకితభావంతో నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్నందుకు గర్వకారణంగా ఉండాలని, అదే సమయంలో ఉద్యోగ బాధ్యతలు సక్రమంగా నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు. వైద్య వృత్తి సేవా భావానికి ప్రతీక అని దానిని నిలబెట్టాలని సూచించారు. ఆసుపత్రికి వైద్యం నిమిత్తం వస్తున్న ప్రజలకు సంతృప్తికర వైద్యం అందించాలని ఆయన ఆదేశించారు. ఏరియా ఆసుపత్రి లో వైద్య సేవలు పట్ల ఆరోపణలు వస్తే సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. మలేరియా స్ప్రేయింగ్ ను పరిశీలించిన ప్రాజెక్టు అధికారి గృహం లోపల, బయట స్ప్రేయింగ్ చేయించుకోవాలని ప్రజలను కోరారు. దోమలను నివారించుటకు ఇది దోహదం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. దోమల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన సూచించారు. స్ప్రేయింగ్ తో పాటు ప్రతి శుక్రవారం డ్రై డేను పాటించాలని, పాత్రలను ఖాళీ చేసి ఎండలో బాగా ఆరబెట్టాలని ఆయన చెప్పారు. దోమ తెరలు కూడా వాడటం అలవాటు చేసుకోవాలని తద్వారా దోమ కాటుకు గురి కాకుండా ఉంటామని ఆయన పేర్కొన్నారు. రక్త హీనత, సంక్రమిత, అసంక్రమిత వ్యాధుల పట్ల అవగాహన పెంపొందిచుకోవాలని కోరారు. పదవ తరగతి తప్పిన విద్యార్థులకు చక్కటి తర్ఫీదు ఇవ్వాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులు ఏ అంశంలో వెనుకబడి ఉన్నారో గ్రహించి అందుకు అనుగుణంగా తర్ఫీదు ఇవ్వాలని ఆయన స్పష్టం చేశారు. అనంతరం పాచిపెంట మండలం గురువు నాయుడుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను, గొలుగు వలసలో ఫ్యామిలీ డాక్టరు వైద్య శిబిరాన్ని తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని మందులు అందుబాటులో ఉండాలని ఆయన అన్నారు. వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన తెలిపారు. ఫ్యామిలీ డాక్టరు వైద్య శిబిరంను గ్రామంలో అందరూ వినియోగించు కోవాలని ఆయన కోరారు. కదలలేని స్థితిలో ఉన్న బాధితులకు ఇంటి వద్ద వైద్య సేవలు అందించాలని ఆయన అన్నారు. గర్భిణీలు, రక్త హీనత కలిగిన వారిని గుర్తించి తగిన సూచనలు సలహాలు ఇవ్వాలని ఆయన ఆదేశించారు. రక్త పోటు, మధు మేహం, కేన్సర్ తదితర సంక్రమిత, అసంక్రమిత వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత వైద్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు విధానంలో ఇ - డిస్ట్రిక్ట్ మేనేజర్ పోస్ట్ భర్తీ

విశాలాంధ్ర-పార్వతీపురం : జిల్లాలో ఇ -డిస్ట్రిక్ట్ మేనేజర్ పోస్ట్ ను కాంట్రాక్టు విధానంలో భర్తీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లాలో ఒక పోస్ట్ ఖాళీ ఉందన్నారు. బిసి-ఎ, బి.ఎస్.సి, బిఈ, బిటెక్ డిగ్రీ లేదా పోస్టు గ్రాడ్యుయేట్ అర్హత కలిగి కమ్యూనికేషన్ స్కిల్స్ కలిగి ఉన్న అభ్యర్ధులు అర్హులని చెప్పారు. 2022 జూలై 1వ తేదీ నాటికి 21 నుండి 35 సంవత్సరాల వయసు ఉన్న అభ్యర్ధులు దరఖాస్తు చేసుకోవచ్చునని సూచించారు. నెలకు రూ.22,500 వేతనం చెల్లించడం జరుగుతుందని, కాంట్రాక్టు కాలపరిమితి ఒక సంవత్సరమని, అభ్యర్ధులకు రాత పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, పరీక్షలో ఉత్తీర్ణులైన వారికి ఇంటర్వ్యూ నిర్వహిస్తామన్నారు. రెండు సంవత్సరాలలో ఐటి సెక్టార్ లో పనిచేసిన అనుభవం కలిగిన వారికి 5 శాతం వెయిటేజ్ మార్కులు కల్పించడం జరుగుతుందని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు జూన్ 7వ తేదీ లోగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో దరఖాస్తులను అందజేయాలని, లేదా రిజిస్టర్ పోస్ట్ ద్వారా పంపించాలని parvathipu-rammanyam.ap.gov.in వెబ్సైట్ ద్వారా కూడా దరఖాస్తు చేయవచ్చని తెలిపారు. అభ్యర్ధులు ఎవరైనా అధికారులను ప్రభావితం చేయుటకు ప్రయత్నించినా లేదా నకిలీ ధృవపత్రాలను సమర్పించినా వారి దరఖాస్తులు తిరస్కరించడం జరుగుతుందని స్పష్టం చేశారు.

మరో తొమ్మిది రోడ్లకు అటవీ అనుమతులు

విశాలాంధ్ర-పార్వతీపురం/బెలగాం: జిల్లా అటవీ హక్కుల కమిటి మరో తొమ్మిది రోడ్లకు అటవీ అనుమతులు (ఫారెస్ట్ క్లియరెన్స్) మంజూరు చేసింది. జిల్లా అటవీ హక్కుల కమిటి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధ్యక్షతన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం సమావేశం అయ్యింది. ఈ సమావేశంలో విస్తృతంగా సమీక్షించి ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించడం కోసం ఆవస్యమని భావించి తొమ్మిది రోడ్లకు అనుమతులు జారీ చేశారు. ఇందులో భామిని మండలం మనిగ నుండి అంటిజోల వరకు (శ్రీకాకుళం జిల్లా వరకు), నడిమిగూడ కాలనీ నుండి గేదెలగూడ వరకు, కొత్తగూడం నుండి నడిమిగూడ వరకు, దిమ్మిడిజోల నుండి కొత్తగూడం వరకు, దోకులగూడ కాలనీ నుండి శ్రీకాకుళం జిల్లా సరిహద్దు వరకు., సీతంపేట మండలంలో రేగులగూడ నుండి పాతపెద్దగూడ, పాతరంగంవలస నుండి రంగంవలస వరకు, పెద్దగూడ నుండి పాత రంగంవలస వరకు రహదారులకు అటవీ అనుమతులు మంజూరు చేశారు. ఈ రహదారులను పిఎం జిఎస్.వై - ఆర్.సిపిఎల్.డబ్ల్యుఇ గ్రాంటు రూ.17.06 కోట్లతో 21.50 కిలోమీటర్ల మేర నిర్మిస్తున్నారు. ఇందులో 8.55 హెక్టార్ల అటవీ ప్రాంతం ఉంది. 1277 మంది గిరిజన ప్రజానీకం ప్రయోజనం పొందనున్నారు. ఈ సమావేశంలో సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కల్పనా కుమారి, జిల్లా అటవీ అధికారి జిఎపి ప్రసూన, పంచాయతీరాజ్ కార్యనిర్వహణ ఇంజినీర్ ఎన్. రాధారాణి, అటవీ రేంజ్ అధికారి జె. తవిటినాయుడు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వెంకటేశ్వర స్వామిని పెద్ద సంఖ్యలో దర్శించుకున్న భక్తులు

విశాలాంధ్ర-సీతంపేట: పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట మండల కేంద్రంలో కొలువై ఉన్నటువంటి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాల యంలో శ్రీవారిని భక్తులు శనివారం పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు. వెంకటేశ్వరుని దర్శనార్థం శ్రీకాకుళం, పార్వతిపురం మన్యం, ఒరిస్సా నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్ర సాదాలను స్వీకరించి సంతోషం వ్యక్తం చేశారు. స్వామివారికి ప్రతిరోజు గోవిందా గోవిందా నామస్మరణంతో ప్రారంభించి పూజ అభిషేకాలతో పాటు కైంకార్యాలు కూడా వేద పండితులు చేస్తూ దేవాలయం అభివృద్ధికి కృషి

ప్రభుత్వ కళాశాలలు ఏర్పాటు చేయాలి : గిరిజన సంక్షేమ సంఘం

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురంలోప్రభుత్వ ఐటిఐ, మహిళా జూనియర్, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర అధ్యక్షులు తాడంగి సాయిబాబు, ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ కోరారు. సాలూరు, పాలకొండ నియోజకవర్గం సీతంపేట, కురుపాం నియోజకవర్గం గుమ్మలక్ష్మీపురంలలో ప్రభుత్వ ఐటిఐలు ఉన్నాయని పార్వతీపురంలో కూడా ఏర్పాటు చేయాలన్నారు.

గిరిజన సంఘం మహాసభలు విజయవంతం చేయండి

విశాలాంధ్ర-కురుపాం : మండలంలోని,నీలకంఠపురం లో గిరిజన సంఘం జిల్లా మహాసభలు పోస్టర్ ను గిరిజన సంఘం నాయకులు విడుదల చేశారు.ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కె.అవినాష్, ఎం.రమణ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులు పోరాడి సాధించుకున్న చట్టాలు, హక్కులు లేకుండా చేస్తున్నాయని జీఓ 3 సుప్రీం కోర్టు రద్దు చేసిందని,1/70 చట్టాన్ని ఎత్తివేయడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు అటవీ సంరక్షణ చట్టానికి సవరణలు తీసుకొచ్చి గిరిజనులను అడవి నుంచి గిరిజనులను వెళ్లగొట్టడానికి చూస్తున్నారని, గిరిజనులకు చదువు అందకుండా చేయడానికి నూతన విద్యావిధానాన్ని తీసుకొచ్చి గిరిజనులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు, జీడి పంటకు మద్దతుధర లేదని, చింత పండు కొనుగోలు చేయడం లేదని అన్నారు , అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు లేవని అన్నారు. ఈ గిరిజన విధానాలు కు వ్యతిరేఖంగా పోరాడాలని అటువంటి పోరాటాలు కు గిరిజన సంఘం జిల్లా మహాసభలు నాంది పలకాలని అన్నారు ఆ మహాసభలకు గిరిజనులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం. శ్రీను, కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొల్లి గంగు నాయుడు వాసు పాల్గొన్నారు.

రెండో రోజు పెదబోగిలిలో గడపగడపకు ...

విశాలాంధ్ర- సీతా నగరం: మండ లంలోని పెదబోగిలి-1 గ్రామసచివాలయంలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారథ్యంలో శనివారంనాడు గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమం రెండో రోజున కూడా ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వహిం చారు. 227వ రోజున 68వ సచివాలయంలో జరిగిన కార్యక్రమానికి గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే జోగారావుకు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, వైఎస్సార్సీపీ కన్వీనర్లు స్థానిక ప్రజలు రెండో రోజున కూడా ఘన స్వాగతం పలికారు.హారతులు ఇచ్చి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరిం చారు.ఎమ్మెల్యే గడప గడపకు కార్యక్రమం ప్రారంభించి ప్రజలను కలుసుకుని వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలపై ఎమ్మెల్యే ప్రజలకు హామీఇస్తూ ప్రజా సమస్యలను సహితం వారి ముంగిటనే పరిష్కరించడం జరుగుతుందన్నారు. గడప గడపకు...అనూహ్య స్పందన లభించినట్లు ఎమ్మెల్యే జోగారావు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు జడ్పీటీసీ మామిడి బాబ్జీ, మండల పార్టీ అధ్యక్షులు బొంగు చిట్టిరాజు, ఎంపీటీసీలు సురగాల గౌరీశ్వరి కిరణ్, బురిడి సూర్యనారాయణ, పెదభోగిలి నాయకులు ఆర్వీ పార్థసారధి, మండల కన్వీనర్ యు.సురేష్, పిఎసిఎస్ ప్రెసిడెంటు సాకేటి కూర్మారావు, పిల్లి సతీష్ కుమార్, కొల్ల శ్రీను,నానారావు, ఇజ్జాడరాంబాబు, ఇజ్జాడ సింహాచలం, ఇజ్జాడ లక్ష్మణరావు, ఎస్.రమేష్, కొల్ల చక్రి, దండి నూకం నాయుడు, దేవదానం,కొల్ల గోవింద్, పిన్నింటి రామారావు,సుంకరి అప్పారావు, పైడిపునాయుడు, ఎం.వెంకన్న, సురగాల.వినోద్, పెంకి ప్రసాద్, గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు పిల్లి సంధ్య వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు పోల ఈశ్వరనారాయణ, తెంటు వెంకటఅప్పల నాయుడు, ఆదివారం ఇదే గ్రామపంచాయతీలో కొనసాగుతుందని ఎమ్మెల్యే జోగారావు చెప్పారు.

ప్రతి విద్యార్థి టెన్త్ ఉత్తీర్ణత సాధించాలి

మండల ప్రత్యేకాధికారి లక్ష్మీనారాయణ

విశాలాంధ్ర-వేపాడ : సప్లిమెంటరీ పరీక్షల్లో ప్రతి విద్యార్థి పదివో తరగతి ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు గుణాత్మక విద్యను అందించాలని మండల ప్రత్యేకాధికారి లక్ష్మీనారాయణ కోరారు. మండలంలోని సోంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తర్ఫీదు తరగతులను ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ టెన్త్ లో ఫెయిలైన ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సప్లిమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని సూచించారు. పరీక్షల్లో ఫెయిలైన విద్యార్థులు కూడా ఉపాధ్యాయులు అందిస్తున్న తర్ఫీదును సద్వినియోగం చేసుకొని తల్లిదండ్రులను సంతృప్తి పరచాలని విద్యార్థులను కోరారు. ఈ పరిశీలనలో ఆయన వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

ధర్మవరం బ్యాడ్మింటన్ శిక్షణ శిబిరానికి వాసవి క్లబ్ రూ.5వేలు వితరణ

విశాలాంధ్ర-శృంగవరపుకోట : మండలంలోని ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో జరుగుతున్న వేసవి బ్యాడ్మింటన్ శిక్షణ శిబిరాన్ని ధర్మవరం వాసవి క్లబ్ సభ్యులు శనివారం సందర్శించి క్రీడాకారులు చూపుతున్న బ్యాడ్మింటన్ నైపుణ్యాలను తిలకించి వాసవి క్లబ్ తరపున క్రీడాకారుల అవసరాలకు గాను ఐదు వేల రూపాయల నగదును అందజేశారు. అనంతరం ప్రతిరోజు ఏర్పాటు చేస్తున్న గ్రుడ్డు, పాలును క్రీడాకారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు కుసుమంచి సంతోష్, రేపాక వెంకటేష్, ఉప్పల రాజేష్, కాపుగంటి సతీష్, రిటైర్డ్ ఆర్మీ జవాన్ పోరాపు వెంకట్రావు, యోగా కోచ్ కళ్యాణి, బ్యాడ్మింటన్ కోచ్ బి.హారిక, జాన కేశవ, క్రీడాకారులు పాల్గొన్నారు.

హుషారుగా శృంగవరపుకోట బ్యాడ్మింటన్ శిక్షణా శిబిరంలో టోర్నమెంట్

విశాలాంధ్ర -శృంగవరపుకోట: శృంగ వరపుకోట కేంబ్రిడ్జి నారాయణ పాఠశాల క్రీడామైదానంలో మే ఐదో తేదీ నుండి మే 31వ తేదీ వరకు జరుగుతున్న వేసవి బ్యాడ్మింటన్ శిక్షణ శిబిరంలో భాగంగా టోర్నమెంటును ఎస్.కోట ప్రభుత్వ ఆసుపత్రి సూపరిం టెండెంట్ డాక్టర్ ఎస్వి సత్యశేఖర్ లాంచనంగా శనివారం ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం క్రీడాకారులు ఆరోగ్య విషయంలో పాటించవలసిన సూత్రాలను తెలియజేశారు. శనివారం డాక్టర్ సత్యశేఖర్ ల్ జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి క్రీడాకారుల మధ్య జరుపుకున్నారు. అనంతరం క్రీడాకారులకు కేకు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చీఫ్ కోచ్ పొట్నూరు శ్రీరాములు మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ను ఐదు విభాగాలుగా రోప్ షటిల్, సబ్ జూనియర్, జూనియర్, సీనియర్, సూపర్ సీనియర్ విభాగాలుగా 90 మంది క్రీడాకారులను విభజించి వారి మధ్య బాలురు, బాలికల సింగిల్స్, డబుల్స్ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన క్రీడాకారులకు ఈనెల 31వ తేదీన జరగబోవు ముగింపు కార్యక్రమంలో బహుమతులు ఇవ్వడం జరుగుతుందని శ్రీరాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆనల మోహన్, ఆనల రమేష్, చీఫ్ కోచ్ పొట్నూరు శ్రీరాములు, కోచ్ లు మహమ్మద్ అస్లాం, కొణతాల సురేష్, క్రీడాకారుల తల్లిదండ్రులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: బొండా డవీధిలో కొలువై ఉన్న శ్రీ మహాగణపతి, కామాక్షి సమేత ఏకాంబరేశ్వర స్వామి వారి దేవాలయం 4వ వార్షికోత్సవం సందర్భం గా ఉదయం 6.00 గంటల నుండి అమ్మవారికి పంచామృత అభిషేకములు, భూపుర శ్రీచక్ర అలంకరణ, దేవి దేవతా మూర్తుల హవణం,సువాసినిలతో శ్రీచక్ర సహస్ర కుంకుమార్చన,సాయంత్రం 5.00 గంటల నుండి 6.00 గంటల వరకు లలితాపా రాయణ 6.00 గంటల నుండి శివపార్వతుల కళ్యాణం కన్నుల. పండువగా నిర్వహించారు. బ్రహ్మశ్రీ లక్కోజు ఓంకారాచారి సిద్ధాంతి, బ్రహ్మశ్రీ పేరుమళ్ల మణికంఠశాస్త్రి సిద్ధాంతి శిష్యబృందం వారిచే, దేవాలయ అర్చకులు బ్రహ్మశ్రీ అండలూరి గంగా ధరాచారి, బ్రహ్మశ్రీ కాకినాడ వెంకట రమణ సిద్ధాంతి ఆధ్వర్యంలో జరిగాయి. ఆలయవార్షికోత్సవము సందర్భంగా అమ్మవారికి భక్తులు సమర్పించిన 108 చీరలుతో శ్రీ కామాక్షి అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ పాలకమండలి అధ్యక్షుడు సోమరాజు,సభ్యులు పాల్గొన్నారు.

చంద్రబాబుతో మహానాడు వేదికను పంచుకున్న యువనేత గొంప కృష్ణ

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఎస్.కోట నియోజకవర్గంలోని ఐదు మండలాల నుండి తెలుగుదేశం పార్టీ యువనేత గొంప కృష్ణ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం సమీపంలో జరుగుతున్న మహానాడుకు టీడీపీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. మహానాడులో పాల్గొన్న గొంప కృష్ణ టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చం నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, ఇతర రాష్ట్ర పలువురు నేతలను కలుసుకున్నారు. అలాగే చంద్రబాబు నాయుడుతో కలిసి మహానాడు వేదికను టీడీపీ నియోజకవర్గ యువనేత గొంప కృష్ణ పంచుకోవడం విశేషం. కాగా ఎస్.కోట మండలం నుండి గొంప కృష్ణ వెంట విశాఖ పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు రాయవరపు చంద్రశేఖర్, మండల పార్టీ కార్యదర్శి జుత్తాడ రామసత్యం, మంగరాజు తదితర నేతలు ఉన్నారు. ఇదిలావుండగా ఐదు బస్సులు, 12 కార్లలో నాయకులు, కార్యకర్తలు మహానాడుకి వెళ్లారు.

ఇకపై వేగవంతంగా పనులకు బిల్లుల చెల్లింపులు

ప్రతివారం చేసిన పనులు రికార్డు చేయండి
కన్వెర్జెన్స్ పనులపై మంత్రి బొత్స ఆదేశాలు
ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టరేట్‌లో సమీక్ష

విశాలాంధ్ర-విజయనగరం : ఉపాధిహామీ కన్వెర్జెన్స్, గడపగడపకు మన ప్రభుత్వం వంటి కార్యక్రమాల కింద మంజూరైన పనులకు రాష్ట్ర ప్రభుత్వం బిల్లుల చెల్లింపును వేగవంతం చేస్తోందని అందువల్ల ఈ కార్యక్రమాల కింద చేపట్టిన పనులను రికార్డు చేయడం, బిల్లులు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయడం తదితర ప్రక్రియ తక్షణం పూర్తిచేయాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వచ్చే నాలుగు నెలల కాలంలో ఈ కార్యక్రమాల కింద చేపట్టిన పనులకు బిల్లుల చెల్లింపులో సమస్యలు వుండబోవని, అందువల్ల జిల్లాలో చేపట్టిన పనులన్నీ పూర్తిచేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మంత్రి శ్రీ బొత్స సత్యనారాయణ శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఇంజనీరింగ్ పనులపై ప్రజాప్రతినిధులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఉపాధిహామీ కన్వర్జెన్స్ నిధులతో చేపట్టిన పనులను ఇకపై ప్రతివారం రికార్డుచేసి, శనివారం నాటికి ఆన్‌లైన్‌లో బిల్లులు అప్‌లోడ్ చేయాలన్నారు. ఈ పనులను నమోదు చేయడం, బిల్లులను అప్‌లోడ్ చేయడం వంటి అంశాల్లో ఉపాధిహామీ సిబ్బంది, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగాల మధ్య సమన్వయం అవసరమని చెప్పారు. జిల్లాలో ఫస్ట్ సిగ్నెటరీ కింద అప్‌లోడ్ చేసిన రూ.38 కోట్లు, రెండో సిగ్నటరీ కింద అప్‌లోడ్ చేసిన బిల్లులు మరో రూ.12 కోట్లు పెండింగ్‌లో వున్నాయని వాటిని త్వరగా చెల్లించేలా చర్యలు చేపట్టాలని మంత్రి పంచాయతీరాజ్ శాఖ రాష్ట్ర స్థాయి అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సూచించారు. ఈ పనులకు సంబంధించి ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి గాని, జిల్లా కలెక్టర్ దృష్టికి గాని ఇంజనీరింగ్ అధికారులు తీసుకువస్తే పరిష్కరిస్తామని మంత్రి స్పష్టంచేశారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో జిల్లాలో మంజూరైన పనులన్నీ వెంటనే ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. మునిసిపల్ ప్రాంతాలు, విద్యుత్ ప్రాంత పంపిణీ సంస్థకు సంబంధించిన పనులకు నిధులు మంజూరు కాలేదని సిపిఓ బాలాజీ తెలిపారు. విద్యుత్ పనులకు సంబంధించి ఇపిడిసిఎల్ సి.ఎం.డి. పృథ్వీతేజతో ఫోన్‌లో మాట్లాడారు. ప్రభుత్వమే బిల్లులు చెల్లిస్తున్నందున ముందస్తుగా నిధుల కోసం కోరకుండా మంజూరైన పనులు వెంటనే చేపట్టాలని మంత్రి సూచించారు. ఈ విషయమై రాష్ట్ర స్థాయిలో అధికారులతో మాట్లాడతామన్నారు. గడపగడపకు కార్యక్రమంలో పనులు చేపట్టేందుకు అవసరమైన సిమెంటు కోసం పనులు చేపట్టేవారితో డి.డి.లు తీయించాలని చెప్పారు. గ్రామీణ నీటి సరఫరా విభాగం పనులకు బిల్లుల చెల్లింపుపై కూడా మంత్రి సమీక్షించారు. దీనిపై రాష్ట్ర స్థాయి అధికారులతో మాట్లాడారు. జిల్లాలో గడపగడపకు మన ప్రభుత్వం కింద 1055 పనులు మంజూరు చేయగా 858 ప్రారంభించడం జరిగిందని పంచాయతీరాజ్ ఎస్.ఇ. గుప్తా వివరించారు. 83 బిల్లులు అప్‌లోడ్ చేశామన్నారు. ఉపాధిహామీ, గడపగడపకు మనప్రభుత్వం కింద చేపట్టిన పనులు ఎలా జరుగుతున్నాయో తరచుగా మండలాల్లో పర్యవేక్షించాలని డిపిఓ శ్రీధర్‌రాజా, జిల్లాపరిషత్ డిప్యూటీ సి.ఇ.ఓ. రాజ్‌కుమార్‌లను మంత్రి ఆదేశించారు. జిల్లాలో ధాన్యం సేకరణ పరిస్థితిపై మంత్రి పౌరసరఫరాల అధికారులు, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ తో చర్చించారు. రబీ సీజనులో జిల్లాలో పెద్దగా లక్ష్యాలేమీ నిర్దేశించలేదని జె.సి. పేర్కొన్నారు.

ఉపాధి హామీలో మొదటి స్థానంలో నిలిచినందుకు అభినందన

ఉపాధిహామీ పనుల్లో జిల్లా జాతీయ స్థాయిలోనే మొదటి స్థానంలో నిలవడం గర్వకారణమని మంత్రి పేర్కొంటూ అధికారులను అభినందించారు. ఉపాధి పనుల్లో మన జిల్లా ప్రతిఏటా ఉత్తమ పనితీరును కనబరుస్తోందని, అదే పంథాను కొనసాగిస్తూ ఈ ఏడాది జాతీయస్థాయిలో మొదటి స్థానంలో నిలవడం పట్ల సంతోషం వ్యక్తంచేశారు. ఈ సమావేశంలో జిల్లాపరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఎస్, ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, సిపిఓ బాలాజీ, పంచాయతీరాజ్ ఎస్.ఇ. గుప్తా, గ్రామీణనీటి సరఫరా ఎస్.ఇ. ఉమాశంకర్, ఇపిడిసిఎల్ ఎస్.ఇ. నాగేశ్వరరావు, డ్వామా పి.డి. ఉమాపరమేశ్వరి, మునిసిపల్ సహాయ కమిషనర్ ప్రసాదరావు, మునిసిపల్ ఇంజనీర్ శ్రీనివాసరావు, పౌరసరఫరాల సంస్థ మేనేజర్ మీనాకుమారి, డి.ఎస్.ఓ. మధుసూదనరావు, డిప్యూటీ సిఇఓ రాజ్‌కుమార్, డిపిఓ శ్రీధర్‌రాజా తదితరులు పాల్గొన్నారు.

నడకతో చక్కటి ఆరోగ్యం

సమాజ హితానికి వాకర్స్ క్లబ్బులు పాటుపడాలి
వాకర్స్ క్లబ్బుల గవర్నర్ కర్రోతు సత్యం

విశాలాంధ్ర-శృంగవరపుకోట: క్రమం తప్పకుండా ప్రతిరోజు అరగంట నడవడం వలన చక్కటి ఆరోగ్యం మన సొంతమవుతుందని విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల(102) వాకర్స్ క్లబ్బుల గవర్నర్ కర్రోతు సత్యం సూచించారు. ఎస్.కోట లోని పుణ్యగిరి వాకర్స్ క్లబ్బును గవర్నర్ సత్యం, కౌన్సిల్ సభ్యులు శనివారం ఉదయం సందర్శించారు. ఈ సందర్భంగా పుణ్యగిరి వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు బుగత వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వాకర్స్ డీజీ (102) సత్యం మాస్టారు మాట్లాడుతూ ప్రతిరోజు నడకతో పాటు చిన్నపాటి వ్యాయామాలు చేయాలని, అలాగే నీవు నడవడంతో పాటు మీ చుట్టుపక్కల ఉన్నవారికి నడకతో కలిగే ఆరోగ్య సూత్రాలను వివరించి చైతన్య వంతులను చేయాలని కోరారు. ఇక క్లబ్ ద్వారా ప్రతి నెలా వైద్య శిబిరాలు, సమాజ హితానికి పాటు పడే సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. చేసిన ప్రతి కార్యక్రమాన్ని వాకర్స్ ఇంటర్నేషనల్ క్లబ్బుకి వాట్సప్ ద్వారా పంపించాలన్నారు. ఇక క్రమం తప్పకుండా నడిచే వారితో కొత్త క్లబ్బులను ఏర్పాటు చేయాలని, తద్వారా సేవా కార్యక్రమాలు పెంచవచ్చున్నారు. ఇక ఇంటర్నేషనల్ క్లబ్బులో మహాత్మాగాంధీ ఫెలోషిప్ సభ్యత్వం తీసుకోవాలని కోరారు. తద్వారా ఇంటర్నేషనల్ వాకర్స్ క్లబ్బు చేసే పలు సేవా కార్యక్రమాలకు దోహద పడుతుందని హితవుచెప్పారు. విశాఖపట్నంలోని ఎంవీపీ కాలనీ సమీపంలో వాకర్స్ ఇంటర్నేషనల్ నూతన కార్యాలయ నిర్మాణం త్వరలో చేపట్టనున్నారని వెల్లడించారు. క్లబ్ సభ్యులు నేత్ర, అవయవ దానం చేసేందుకు, పలువురితో చేయించేందుకు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. డిప్యూటీ గవర్నర్ ఈ.విజయ్ కుమార్, రీజియ న్ కౌన్సిలర్ కె.ఎర్నాయుడు, కేబినెట్ ట్రెజరర్ కేవీ రమణ మూర్తి, కేబినెట్ సెక్రటరీ టి.చిరంజీవి రావు తదితరులు మాట్లాడుతూ ప్రతి మనిషికి నడక, నడత ముఖ్యమని హితవుపలికారు. ఎస్.కోట పుణ్యగిరి క్లబ్ చేస్తున్న సేవలు ఆమోఘమని కొనియాడారు. అయితే చేస్తున్న సేవా కార్యక్ర మాలు జిల్లా, ఇంటర్నేషనల్ క్లబ్బుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. మీ క్లబ్ సభ్యులు ఎంజీఎఫ్ లో సభ్యులుగా చేరాలని, సమాజ హితానికి పాటుపడేలా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. పుణ్యగిరి క్లబ్ అధ్యక్ష, కార్యదర్శి బుగత వెంకటేశ్వరరావు, డబ్ల్యు.ఎన్. శర్మ, సీనియర్ సలహాదారు ఏ.మల్లేశ్వరరావు మాట్లాడుతూ క్లబ్ ద్వారా ఎస్.కోట మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా పుణ్యగిరి క్షేత్రానికి వచ్చే భక్తులకు ప్రతీ ఏటా రూ.80వేలతో పులిహోర, మజ్జిగ పంపిణీ, పేద గిరిజనులకు బట్టలు, ఉచిత వైద్య శిబిరాలు, శంకర్ ఫౌండేషన్ సంస్థ, పుణ్యగిరి వాకర్స్ క్లబ్ సంయుక్తంగా 250మందికి ఉచిత కంటి పరీక్షలు, శస్త్ర చికిత్సలు తదితర సేవా కార్యక్రమాలను వివరిం చారు. త్వరలోనే పుణ్యగిరి వాకర్ క్లబ్ నేతృత్వంలో కొత్తగా మహిళా క్లబ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం వాకర్స్ గవర్నర్ సత్యం మాస్టారు, పుణ్యగిరి క్లబ్ అధ్యక్షుడు బుగత వెంకటేశ్వరరావును సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ కార్యవర్గ సభ్యులు పెనగంటి గంగరాజు, అప్పలనాయుడు, సీహెచ్ సుబ్బారావు, మంథా సుబ్బారావు, జాలీ వాకర్ గుండపు కృష్ణారావు, మోపాడ వెంకటరమణ, వసంత అప్పారావు, నవీన్ పడాల్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేట నీళ్ళ ట్యాంకు వద్ద ఆరవ ఫుడ్ బ్యాంక్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఈనెల 28వ తేదీన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక కొత్తపేట నీళ్ళ ట్యాంకు వద్ద ఆరవ ఫుడ్ బ్యాంక్ ను ప్రారంభించనున్నట్లు డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి వెల్లడించారు. శనివారం నగరంలో ఏర్పాటైన రక్తదాన శిబిరాలను ఆమె సందర్శించారు. రక్తదాతలను అభినందించారు. నగరంలో ఏడు ప్రాంతాలలో రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేశారు. కాకతీయ కళ్యాణమండపం, కంటోన్మెంట్ పార్టీ కార్యాలయం, రోటరీ క్లబ్, సిటీ క్లబ్, రాజీవ్ క్రీడా ప్రాంగణం, కోలగట్ల నివాసం, శుభమస్తు కల్యాణ మండపాలలో రక్తదాన శిబిరాలలో పలువురు యువత, పార్టీ నాయకులు, కార్యకర్తలు రక్తాన్ని దానమిచ్చారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి మాట్లాడుతూ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి పై అభిమానంతో పలువురు స్వచ్ఛందంగా తరలివచ్చి రక్తాన్ని దానమివ్వడం అభినందనీయమన్నారు. వేసవికాలంలో రక్త నిల్వ కేంద్రాల్లో రక్తం కొరత తీవ్రంగా ఉంటున్న దృష్ట్యా ఆయన జన్మదినోత్సవం రోజున పెద్దఎత్తున యువత రక్తాన్ని దానం ఇవ్వడానికి ముందుకు వచ్చారన్నారు. రక్తదాతలే ప్రాణదాతలన్న విషయాన్ని గమనించాలన్నారు. మనిషి ప్రాణాపాయ స్థితిలో రక్తాన్ని అందించడం అంటే వేరొకరికి ప్రాణాన్ని దానం చేసినట్లే అవుతుందని అన్నారు. ఆదివారం కోలగట్ల వీరభద్ర స్వామి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నగరం, మండలంలో పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలను పార్టీ శ్రేణులు నిర్వహిస్తున్నాయన్నారు. విరివిగా అన్నదాన కార్యక్రమాలు, దేవాలయాల లో పూజలు, కొన్నిచోట్ల పేదలకు గొడుగులు,చెప్పులు పంపిణీ, దంత వైద్య శిబిరాలు వంటివి నిర్వహించనున్నట్లు చెప్పారు. అదేవిధంగా కొత్తపేట నీళ్ళ ట్యాంకు వద్ద పేద ప్రజల ఆకలి బాధలను తీర్చే ఫుడ్ బ్యాంకును ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. కార్పొరేటర్ బండారు ఆనందరావు మాట్లాడుతూ కోలగట్లపై ఉన్న అభిమానంతో యువత పెద్ద ఎత్తున రక్తాన్ని దానిని ఇచ్చారన్నారు. అలాగే పలు సేవా కార్యక్రమాలలో పాల్గొని జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోలగట్ల తమన్న శెట్టి, ఎస్ వి వి రాజేష్, ఆసపు వేణు, అల్లు చాణక్య, గుజ్జల నారాయణరావు, కడియాల రామకృష్ణ, కనకన నాగవల్లి పట్నాన పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

బిల్లులను వెంటనే అప్లోడ్ చేయాలి

జెడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-విజయనగరంః చేపట్టిన అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయడంతోపాటు, వాటికి త్వరగా బిల్లులను ఇప్పించాల్సిన బాధ్యత కూడా మనపై ఉందని జెడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. ఇప్పటివరకు పూర్తి చేసిన పనుల బిల్లులన్నీ ఆన్‌లైన్ లో అప్‌లోడ్ చేసేందుకు సిద్ధం చేయాలని, అధికారులను ఆదేశించారు. జిల్లాలోని రాజాం నియోజకవర్గంతోపాటు, పార్వతీపురం మన్యం జిల్లాలోని పార్వతీపురం, కురుపాం, సాలూరు, పాలకొండ నియోజకవర్గాల్లో గ్రామీణ ఉపాధిహామీ పథకం కన్వర్జెన్సీ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులపై జెడ్పి సమావేశ మందిరంలో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉపాధిహామీ పథకంకింద కన్వర్జెన్సీ నిధులతో పంచాయితీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ తదితర శాఖల ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రాధాన్యతా పనులు, వ్యవ సాయ అనుబంధ శాఖలు, సాగునీటి శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన పనులకు సంబంధించి పెండింగ్ బిల్లులపై చర్చించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ, పూర్తి చేసిన పనులకు ఇప్పటికే చాలా వరకు బిల్లులను అప్లోడ్ చేయడం జరిగిందన్నారు. ఇవి కాకుండా ఇంకా మరికొన్ని విభాగాల్లో బిల్లులు పెండింగ్ ఉన్నాయని, వాటిని కూడా అప్‌లోడ్ చేసేందుకు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఎంసిసి స్థాయిలో, డిసిసి స్థాయిలో ఎక్కడా బిల్లులు పెండింగ్ లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని స్పష్టం చేశారు. ఏదైనా సాంకేతిక సమస్యలు ఉంటే, వివిధ శాఖలు సమన్వయంతో, వెంటవెంటనే పరిష్కరించుకొని, యుద్ధప్రాతిపదికన 24 గంటల్లో బిల్లులన్నీ అప్‌లోడ్ చేసేందుకు సిద్ధం చేయాలని ఆదేశించారు. సమావేశంలో జెడ్‌పి డిప్యూటీ సిఈఓ కె.రాజ్‌కుమార్, విజయనగరం డ్వామా పిడి జి.ఉమాపరమేశ్వరి, మన్యం జిల్లా డ్వామా పిడి కె.రామచంద్రరావు, పంచాయితీరాజ్ ఎస్‌ఈ ఎంవిఆర్ కృష్ణాజీ, రెండు జిల్లాల వివిధ శాఖల అధికారులు, ఎంపిడిఓలు, ఉపాధిహామీ ఏపిఓలు, ఇతర ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో వాలంటీర్ల వ్యవస్థ గొప్పది...

వాలంటీర్లకు పురస్కారాలు ప్రదానోత్సవంలో ఎమ్మెల్సీ రఘురాజు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: మన రాష్ట్రంలో గ్రామ వాలంటీర్లు అనే గొప్ప వ్యవస్థ నడుస్తోందని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అన్నారు. ఎస్.కోట మండలంలోని బొడ్డవర, దారపర్తి పంచాయతీ పరిధిలో ఉత్తమ సేవలందజేసిన గ్రామ వాలంటీర్లకు ఎమ్మెల్సీ రఘురాజు శనివారం పురస్కారాలు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాష్ట్రంలోని గ్రామ వాలంటీర్ వ్యవస్థ వైపు ఇప్పుడు దేశం మొత్తం చూడడం మన రాష్ట్ర ప్రభుత్వమునకు గర్వకారణమని పేర్కొన్నారు. సీఎం వైఎస్ జగనన్న వివక్ష, అవినీతికి తావు లేకుండా, కుల, మత రాజకీయాలను పట్టించుకోకుండా ఒక వ్యవస్థ కోసం కలగన్నారని, రాష్ట్రంలో వలంటీర్ వ్యవస్థ ద్వారా ఆ కల సాకారమైందని ప్రశంసించారు. లాభాపేక్ష లేకుండా సేవే పరమావధిగా వాలంటీర్లు ముందుకు సాగుతున్నారని, ఎంత సేవ చేస్తున్నామనే భావన మాత్రమే వాలంటీర్లలో కనిపిస్తుందని కొనియాడారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా 33 రకాల సేవలను ప్రతీ ఇంటికి అందిస్తున్నారని, రాష్ట్రం మొత్తంమీద 2 లక్షల 60 వేలమంది వాలంటీర్లు, లక్షల మందికి పైగా లబ్ధిదారులకు సేవలు అందించేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. కరోనా కష్టకాలంలో రాష్ట్రంలో ఇంటింటికి తిరిగి వైద్య పరీక్షలు నిర్వహిస్తూ సమాచారాన్ని తెలుసుకుంటూ ఉన్నతాధి కారులకు ఆ సమాచారాన్ని చేరవేస్తూ దేశంలోనే అత్యధిక కోవిడ్ టెస్ట్ లు చేసిన రాష్ట్రంగా మన ఆంధ్ర రాష్ట్రాన్ని నిలిపిన ఘనత ముమ్మాటికీ వాలంటీర్లదేనని కొనియాడారు. ఏ పథకమైనా వివక్షకు తావు లేకుండా వాలం టీర్లు సేవలు అందిస్తున్నారని, వాలంటీర్లు అంటే గొప్ప సైనికులు, గొప్ప సేవకులని పేర్కొంటూ, వారి సేవలకు గుర్తింపుగా, ప్రోత్సాహకంగా ప్రభుత్వం సన్మాన కార్యక్రమాలు చేస్తున్నదని తెలిపారు. సేవా మిత్ర కింద పదివేలు, సేవా రత్న కింద ఇరవై వేలు, సేవా వజ్ర కింద ముప్పై వేల నగదును ప్రభుత్వం మంజూరు చేసి అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం, ఉత్తమ సేవలందించి సేవామిత్ర అవార్డు పొందిన గ్రామ వాలంటీర్లకు సాలువాలతో సత్కరించి, సర్టిఫికెట్లు ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.పి సండి సోమేశ్వరరావు, వైస్ ఎం.పి.పి ఇందుకూరి సుధారాజు, మూలబొడ్డవర సర్పంచ్ కుమారి మీనా, వైస్ సర్పంచ్ అప్పారావు, దారపర్తి సర్పంచ్ సన్యాసి, ఎం.పి.టి.సి లగుడు లక్ష్మి, నాయకులు మురళీరాజు, సన్యాసిదేముడు, కేతా వీరన్న, ఈశ్వరరావు, ఎం.పి.డి.ఓ శేషుబాబు, సచివాలయాల సిబ్బంది, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

రైతులపై మరీ ఇంత కక్ష సాధింపు ప్రభుత్వానికి తగదు

అమరావతి రైతులకు ఇళ్ల పట్టాలు విద్వేషాల కొరకే పంపిణీ
లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి

విశాలాంధ్ర-సాలూరు టౌన్: అమరావతి రైతులకు ఇళ్ల పట్టాలు పంపిణీ విద్వేషాలు రెచ్చగొట్టడం కోసమే అని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి పేర్కొన్నారు. శనివారం సాలూరు పట్టణం జాహ్నవి మెడికల్ క్లినిక్ లోఅమరావతి రైతులపై, ప్రస్తుత రాజకీయాల పరిస్థితిపై పత్రికా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీశెట్టి బాబ్జి మాట్లాడుతూ రైతులపై రాష్ట్ర ప్రభుత్వం ప్రవర్తిస్తున్న తీరు మరీ దారుణంగా ఉందని, అమరావతిలో ఆర్5 జోన్ పేరుతో ఇళ్ల పట్టాల పంపిణీ చెయ్యడం అమరావతి రైతులు, పరిసరాల ప్రజల మధ్య విద్వేషాలు రగల్చడం కోసమే తప్ప పేద ప్రజల పై ప్రేమ కాదని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి రాజకీయంగా ప్రతిపక్ష నేత చంద్రబాబుపై కోపం ఉంటే ఉండొచ్చని ఆ కోపాన్ని రాష్ట్ర అభివృద్ధికి వేల ఎకరాలు ఇచ్చిన రైతులు వారి కుటుంబాలపై చూపించడం సరికాదన్నారు, అధికారంలో ఎవరు ఉన్నా రైతులతో కుదుర్చుకున్న అగ్రిమెంట్ ప్రకారం నడుచుకోవాల్సిందేనని అన్నారు. సెంటు భూమి పంపిణీ పేరుతో రాజధాని మాస్టర్ ప్లాన్ ని ప్రభుత్వం విచ్ఛిన్నం చేయడం సరికాదన్నారు. భూములిచ్చిన రైతుల సమస్యలపై ముఖ్యమంత్రి దృష్టిసారించి వారికి అండగా ఉండాలేకానీ కక్ష తీర్చుకొనేందుకు రైతు కుటుంబాలను బలిచెయ్యకూడదని హితవుపలికారు. ముఖ్యమంత్రి జగన్ రైతు కుటుంబాల ఉసురుపోసుకుంటున్నాడనే మాట ప్రభుత్వం కి మంచిది కాదన్నారు.

అధికారులకి బాధ్యత లేదా !!

రాష్ట్రంలో ప్రతి అంశాన్ని పాలకులు రాజకీయ కోణంలో చూస్తూ పోలీసులను, పరిపాలనా యంత్రాంగాన్ని తమకు అనుకూలంగా మలుచుకుంటే రాష్ట్రంలోని సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ముఖ్యమంత్రికి మంత్రులకి వాస్తవాలు చెప్పి ప్రజలకి అన్యాయం జరగకుండా చూడకపోతే జరుగుతున్న పరిణామాలకి వారు కూడా బాధ్యత వహించవలసి వస్తుందని తెలియజేశారు. అధికారం ఎవ్వరికీ శాశ్వతం కాదని, అధికార క్రీడలో ప్రజలు నలిగిపోకుండా అధికారులు బాధితులకు అండగా ఉండటమే కాకుండా బాధ్యతగా వెలగాలని భీశెట్టి కోరారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు ప్రజలు గమనిస్తున్నారని సరైన గుణపాఠం నేర్పుతారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో క్యాన్సర్ ఆసుపత్రి సాధన సమితి జిల్లా ప్రతినిధి పసుమూర్తి నరేష్ పాల్గొన్నారు.

యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ పనులు

ఏఈ చొరవతో విద్యుత్ సరఫరా

విశాలాంధ్ర -వేపాడ: మండలంలోని కొండ గంగుపూడి పంచాయితీలో గత రెండు రోజుల క్రితం వీచిన ఈదురుగాలులకు విద్యుత్ స్తంభాలు విరిగిపోవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగడంతో గిరిజన గ్రామాల్లో గిరిజనులు అవస్థలు పడ్డారు. ఈ మేరకు విద్యుత్ శాఖ ఏయి సూర్యనారాయణ స్పందించి తన సిబ్బందితో యుద్ధ ప్రాతిపదికన పనులుచేపట్టి విరిగిన స్తంభాలను పునరుద్ధరించి గిరిజన గ్రామాలకు విద్యుత్ సరఫరా చేశారు. విద్యుత్ పునరుద్ధరించడంతో ఆయా గ్రామాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

జిల్లాలో క్రైస్తవ సోదరుల సమస్యల పరిష్కారానికై విజయనగరంలో 31న కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర -విజయనగరం టౌన్: జిల్లాలో క్రైస్తవ సోదరుల సమస్యల పరిష్కారానికై జిల్లా కేంద్రమైన విజయనగరంలో ఈనెల 31న కార్యాలయాన్ని ప్రారంభి స్తున్నామని జిల్లా పాస్టర్ల ఫెడరేషన్ అధ్యక్షులు రెవరెండ్ ఎం.యేసురత్నం తెలిపారు. ఈమేరకు కె.ఎల్.పురంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్ర కార్యా లయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల నుంచి ఏసు ఆరాధకులు, పాస్టర్లు హాజరై విజయవంతం చేయా లని పిలుపునిచ్చారు. ఎ.పి.పి.ఎఫ్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై కార్యాలయాన్ని ప్రారం భిస్తారని పేర్కొన్నారు. ఏసు ప్రేమాలయం పాస్టర్ అలజంగి రవికుమార్ మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక కార్యాలయం ఉండడంవల్ల సమస్యల పరిష్కారానికై సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన వారికి ఎంతో ఉపయు క్తంగా ఉంటుందన్నారు. జిల్లా కేంద్ర కార్యాలయాన్ని క్రైస్తవ సోదరులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో సంఘ ప్రతినిధులు జి.ఈశ్వరరావు, ఎ.రవికుమార్, ఎం.దీవెనరాజు, టి.తాతారావు, యు.సాల్మన్ రాజు, కె.తిమోతి, పి.సంతోష్, చౌదరి లు పాల్గొన్నారు.

జన్మదినం పురస్కరించుకొని పలువురికి మేలుచేసే

సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయం

జెడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ కితాబు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామి జన్మదినోత్సవం నేపథ్యంలో నగరంలో పెద్ద ఎత్తున రక్తదాన శిబిరాలు ఏర్పాటు కావడం సంతోషదాయకమని జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ కొనియాడారు. ఆదివారం కోలగట్ల జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని రెండు రోజులు వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు నిర్ణయించాయి. ఈ మేరకు శనివారం ఉదయం నగరంలో పలుచోట్ల రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేశారు. వైసీపీ శ్రేణులు, యువజన విభాగం ఆధ్వర్యంలో ఏడు చోట్ల రక్తదాన శిబిరాలను నిర్వహించి 1,030 మంది రక్తదాతల నుండి 1,030 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ముందుగా కోలగట్ల నివాసం వద్ద రక్తదాన శిబిరాన్ని పార్లమెంట్ సభ్యులు బెల్లన చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ అందరి ఆదరాభిమానాలను చూరగొని, అభిమాన పాత్రుడిగా, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు వంటివి కాకుండా పూర్తి సేవా కార్యక్రమాలతో జన్మదిన వేడుకలను జరపడం హర్షదాయకమన్నారు. ఆయనపై ఉన్న అభిమానాన్ని చాటు కునే విధంగా యువకులు, విద్యార్థి విభాగం, వైసీపీ శ్రేణులు స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. ప్రతి సంవత్సరం పండగ వాతావరణం లో కోలగట్ల జన్మదినోత్సవాలు జరుపుకోవడం, వాటిలో తాము కూడా భాగస్వామ్యాలు కావడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని జన్మదిన వేడుకలను మరింత ఘనంగా జరుపుకోవాలని అందుకు భగవంతుడు కోలగట్లకు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి, రేవతి దేవి, ఫ్లోర్ లీడర్ ఎస్ వి వి రాజేష్, వైసీపీ నగర అధ్యక్షుడు ఆశపు వేణు, రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి మండల డైరెక్టర్ సంగం రెడ్డి బంగారు నాయుడు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, జోనల్ ఇన్చార్జులు, విద్యార్థి విభాగం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేటలో హౌసింగ్ డే కార్యక్రమం

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని జగ్గయ్యపేట గ్రామంలో శనివారంమండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో హౌసింగ్ డే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అలాగే గ్రామంలో జగనన్న లేఅవుట్ 5 ఇల్లులు, సొంత స్థలాలకు సంబంధించి 20 ఇళ్లులు కాగా,మొత్తంగా 25 ఇళ్లులు మంజూరయ్యాయి. అదేవిధంగా జగనన్న లేఅవుటుకు సంబంధించి మంజూరైన ఐదు ఇళ్లలు బిబిఎల్ స్థాయిలో ఉండగా, సొంత స్థలాలకు సంబంధించి ఎస్ఎస్ -1, బిబిఎల్-3, బిఎల్-3,ఆర్ ఎల్ -1,ఆర్ సి స్థాయిలో ఒకటి ఉండగా,11 ఇల్లులు నిర్మాణం పూర్తయ్యాయి. సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ వంటాకు శ్రీను,ఈవోపీఆర్డి సూర్యనారాయణ,ఉపాధి హామీ పథకం ఏపీఓ సన్యాసినాయుడు,విద్యుత్ శాఖ అధికారి సిహెచ్ సూరిబాబు,హౌసింగ్ ఏఈ గంటా అప్పలనాయుడు, పంచాయతీరాజ్ జే.ఈ మహమ్మద్ అలీ,పంచాయతీ కార్యదర్శి రవి,వాలంటీర్లు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

అత్యవసర వైద్యం పై అవగాహన అవసరం

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్: ప్రమాద బాధితులను కాపాడే అత్యవసర వైద్యంపై ప్రతి ఒక్కరు అవగా హన కలిగి ఉండాలని ట్రాఫిక్ డిఎస్పి డి.విశ్వనాథ్ విజ్ఞప్తి చేశారు. ఎమర్జెన్సీ మెడిసిన్ దినోత్సవం సందర్భంగా తిరుమల మెడికవర్ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది శనివారం కోట వద్ద అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ డిఎస్పి విశ్వనాథ్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల వల్ల మరణాలు ఎక్కువగా సంభవిస్తు న్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బాధితులను కాపాడేందుకు వినియో గించే అత్యవసర వైద్యంపై ప్రతి ఒక్కరు అవగాహన కల్పించుకోవడం ఎంతైనా అవసరమని పేర్కొన్నారు. ప్రజా ప్రయోజన కరమైన సదస్సులు నిర్వహిస్తున్న తిరుమల యాజమా న్యానికి ఆయన అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో తిరుమల మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ పద్మకుమార్, డాక్టర్ పి. ఎస్. వి రామారావు, డాక్టర్ మహేష్, డాక్టర్ శివవరప్రసాద్, డాక్టర్ వెంకటేష్, ఏ.ఓ నారాయణ, ఆసుపత్రి, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న ముద్దుబిడ్డలు గ్రామ వాలంటీర్లు

జెడ్పీటీసీ సభ్యులు ఎస్ అప్పారావు

విశాలాంధ్ర-వేపాడ : సంక్షేమ పథకాల పంపిణీలో గ్రామ వాలంటీర్లు జగనన్న ముద్దు బిడ్డలని జడ్పీటీసీ సభ్యులు ఎస్ అప్పారావు అన్నారు. మండలంలోని దబ్బిరాజుపేట, జాకేరు, రామస్వామిపేట సచివాలయాల పరిధిలోని చామలాపల్లి, గుడివాడ, కరకవలస, పెదకృష్ణరాజపురం తదితర ఏడు గ్రామాలకు చెందిన వాలంటీర్లకు శనివారం దబ్బిరాజుపేట సచివాలయం వద్ద సేవా వజ్రం, సేవా రత్న, సేవా మిత్ర పురస్కారాలను పురస్కరించుకొని సన్మాన సత్కారాలను నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ అప్పారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్నను మరోసారి అధికారంలోకి తీసుకువచ్చే భాద్యతను గ్రామ వాలంటీర్లపై ఉందన్నారు. మీకు అండగా జగనన్నతో పాటు పార్టీ నాయకులు శ్రేణులు నిలుస్తాయన్నారు. వైసీపీ మళ్ళీ అధికారంలోకి రాకుంటే జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో పాటు వాలంటీర్ వ్యవస్థను కూడా రద్దు చేసే అవకాశం ఉన్నందున మనందరం అప్రమత్తమై ఉండాలన్నారు. మండల పార్టీ అధ్యక్షులు ముమ్మలూరి జగ్గిబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో సర్పంచులు దండుపాటి ముత్యాలమ్మ, కోలా సతీష్, వడ్లమాని శర్మ, ఎంపీటీసీ సభ్యులు టీవీ రమణ, చామంతుల లక్ష్మి, వైసీపీ నాయకులు బుద్ధ అప్పలనాయుడు, దుల్ల అప్పన్న, ఎమ్ వెంకటరావు, సత్తిబాబు, కె మురళి, బీల వెంకటరావు, పి కృష్ణ, గొల్లు రామారావు, దండుపాటి సత్తిబాబు, చామంతుల గంగాధర్, మండల పంచాయతీ విస్తరణ అధికారి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-కొమరాడ: చిన్నపిల్లలు ఆరోగ్య పట్ల ఎప్పటికప్పుడు ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షణ ఉండాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి(డి ఐ ఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు సూచించారు. శనివారం మర్కొండ పుట్టి, చంద్రంపేట గ్రామాలను సందర్శించారు. ఐదు సం.లోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో ,రెండు సం.లోపు పిల్లలను గృహ సందర్శనలు చేసి ఆరోగ్య పర్యవేక్షణ చేశారు. టీకా కార్డులను పరిశీలించి టీకాలు షెడ్యూల్ ప్రకారం వేస్తున్నదీ తారీఖులను పరిశీలించారు. ముఖ్యంగా మీజిల్స్,రుబెల్లా(ఎమ్ ఆర్) వ్యాక్సిన్ 9 నెలలు నిండిన పిల్లలకు మొదటి డోసు,16 నెలలు పూర్తైన వారికి రెండో డోసు తప్పనిసరిగా వేయాలని, ఎవరైనా డ్రాప్ ఔట్స్,లెఫ్ట్ ఔట్స్ ఉంటే సర్వే చేసి గుర్తించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. పిల్లలు వయస్సు తగ్గ బరువు ఉండాలని, సంబంధిత గ్రాఫ్ చార్ట్ ను ప్రతినెలా ఎమ్ సిపి కార్డులో విధిగా గుర్తించాలని అంగన్వాడీ సిబ్బందికి, వైద్య సిబ్బందికి సూచించారు. అదేవిధంగా పిల్లలకు ఆ యా వయస్సుకు తగ్గట్టు చేయాల్సిన ప్రక్రియలు చేస్తున్నదీ లేనిదీ సిబ్బంది, ఇటు తల్లిదండ్రులు కూడా గమనించాలని,సంబంధిత వివరాలు సులభంగా గుర్తించే విధంగా ఎమ్ సిపి కార్డులో పొందుపర్చబడ్డాయన్నారు. వారానికి రెండుసార్లు ఐరన్ సిరప్ ద్రావణాన్ని తప్పకుండా ఐదు సం.లోపు పిల్లలకు వేయించాలన్నారు. వేసవి రీత్యా పిల్లలు డీహైడ్రేషన్ కు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. కొన్ని అత్యవసర మందులు, ఓఆర్ఎస్ పిల్లల తల్లిదండ్రుల వద్ద ఉండాలని,వినియోగించే పద్ధతులను సూచించాలన్నా ఈ కార్యక్రమంలో జయగౌడ్, పార్వతి,అనూష,లత, రామ కృష్ణ, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

తన ఇంటి నుండే ప్రారంభించిన గొప్ప సంస్కర్త

విశాలాంధ్ర-విజయనగరం క్రైమ్: తన ఇంటి నుంచే సంఘ సంస్కరణలను ప్రారం భించిన గొప్ప సంఘసంస్కర్త కందుకూరి వీరేశలింగం పంతులని జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి మజ్జి కృష్ణారావు తెలిపారు. తమన్నా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విజయనగరం కనపాక నవజీవన్ వృద్ధాశ్రమం లో శనివారం నవయుగ వైతాళికుడు, సంఘ సంస్కర్త,రావు బహదూర్ కందుకూరి వీరేశ లింగం పంతులు 104వ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బొడ్డేపల్లి రామకృష్ణారావు, సీనియర్ ఎయిర్ వెటరన్ సాగి నారాయణరాజు, వృద్ధాశ్రమం కో-ఆర్డినేటర్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు కృష్ణ, ఆశ్రమం నిర్వాసితులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో ముగ్గురికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఎస్.కోట మండలం, ధర్మవరం గ్రామ సమీప మలుపు వద్ద రెండు ద్విచక్ర వాహనాలు శనివారం రాత్రి ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో ఒక బైకుపై ప్రయాణిస్తున్న ఇద్దరి కాళ్లకు తీవ్ర గాయాలు కాగా.. మరొక బైకుపై ప్రయాణిస్తున్న వ్యక్తి పరిస్థితి విషమంగా ఉందని, గాయపడ్డ వారిని 108 వాహనంలో శృంగవరపుకోట సీహెచ్సీకి తరలించి చికిత్స అందిస్తున్నారు. కాగా బైకులు ఢీకొన్న ఘటనలో జామి మండలం, పావాడ గ్రామానికి చెందిన అల్లు వెంకటరావు, విజయనగరంకి చెందిన ముంజేటి దమరకనాథ్, పూల మోహనకృష్ణలు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో గాయపడ్డ యువకుల విషయమై సీహెచ్సీ సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు..

పర్యావరణ కాలుష్యం పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-కురుపాం : మండలంలో కురుపాం మేజర్ పంచాయతీ పరిధిలో గల మంతీనివలస గ్రామంలో శనివారం అటవీ శాఖ బీట్ అధికారి కె.ఆనంద్ ప్లాస్టిక్ నిషేధంపై గిరిజన ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ సంచులు, గ్లాసులు, బాటిల్స్ వాడడకం పూర్తిగా తగ్గించాలని అవి వాడడం వల్ల భూమిలో కలవక పోవడం జరుగుతుందని దానివలన ప్రజలకు చాలా వ్యాధులు పొంచి ఉండే ప్రమాదం ఉందన్నారు. ఈ నేపధ్యంలో ప్రజలందరూ ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది రౌతు కోటి, గిరిజన యువత, గిరిజన ప్రజలు,బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు. ...

ప్రశాంతంగా అంగన్వాడీ ఇంటర్వ్యూలు

పార్వతీపురం/బెలగాం: కలెక్టర్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకుల ఇంటర్వ్యూలు ప్రశాంతంగా ముగిశాయి. జిల్లా రెవెన్యూ అధికారి జల్లేపల్లి వెంకటరావు అధ్యక్షతన జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డా. బగాది జగన్నాథరావు, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కేతిరెడ్డి విజయ గౌరీ అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. పార్వతీపురం, పాలకొండ రెవెన్యూ డివిజన్లలోని మైదాన ప్రాంత మూడు ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలోని ఖాళీగా ఉన్న 12 పోస్టుల భర్తీకి గాను 3 అంగన్వాడి కార్యకర్తలు, 9 అంగన్వాడి సహాయకులకు నియామకాల కొరకు అభ్యర్థులకు ఇంటర్వ్యూలు చేశారు. అంగన్వాడి కార్యకర్తలు పోస్టుకు 15మంది అభ్యర్థులు హాజరు కాగా, అంగన్వాడి సహాయకులకు 18 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కొమరాడ, పాలకొండ సిడిపిఓలు జి. సుగుణ కుమారి, ఎస్. గీత తదితరులు పాల్గొన్నారు.

పలువురికి ఇళ్ళస్థలాల పట్టాలు పంపిణీ

విశాలాంధ్ర-సీతానగరం: పెదబోగిలి,సీతానగరంలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జోగారావు తన దృష్టికి తీసుకొని వచ్చిన పలు సమస్యలను వెంట వెంటనే స్థానిక మండల అధికారులతో మాట్లాడి పరిష్కారం చేశారు. ఐదుగురుకు ఇళ్ళ స్థలాల పట్టాల పంపిణీ చేపట్టారు. స్థానిక చర్చి ఫాదర్ కు క్రిస్టియన్ కుల ధృవీకరణ పత్రం వెంటనే అందజేసే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ మామిడి బాబ్జీ, మండల పార్టీ అధ్యక్షులు బొంగు చిట్టిరాజు, ఎంపీటీసీలు సురగాల గౌరీశ్వరి కిరణ్, బురిడి సూర్యనారాయణ, పెదభోగిలి నాయకులు ఆర్వీ పార్థసారధి, మండల కన్వీనర్ యు.సురేష్, పిఎసిఎస్ ప్రెసిడెంటు సాకేటి కూర్మారావు, పిల్లి సతీష్ కుమార్, కొల్ల శ్రీను,నానారావు, ఇజ్జాడరాంబాబు, ఇజ్జాడ సింహాచలం, ఇజ్జాడ లక్ష్మణరావు, ఎస్.రమేష్, కొల్ల చక్రి, దండి నూకం నాయుడు, దేవదానం,కొల్ల గోవింద్, పిన్నింటి రామారావు,సుంకరి అప్పారావు, పైడిపునాయుడు, ఎం.వెంకన్న, సురగాల.వినోద్, పెంకి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థులను టాపర్స్‌గా తయారు చేయండి

శతశాతం ఉత్తీర్ణత సాధించాల్సిందే...
విద్యార్థుల విద్య, ఆరోగ్యంపై దృష్టిపెట్టాలి : కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-విజయనగరం: ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాల విద్యార్థులను టాపర్స్‌గా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి కోరారు. హాస్టల్ విద్యార్థులంతా వచ్చే సంవత్సరంలో శతశాతం ఉత్తీర్ణత సాధించాలని, దీనికోసం విద్యాసంవత్సరం ప్రారంభం నుంచే తగిన ప్రణాళికను అమలు చేయాలని ఆదేశించారు. విద్యార్థుల విద్య, ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని సూచించారు. మోడల్ స్కూళ్లు, కెజిబివిలు, ఎస్‌సి, బిసి, ఎస్‌టి, దివ్యాంగ సంక్షేమ వసతి గృహాలు, జ్యోతిభా పూలే బిసి గురుకులాలు, అంబేద్కర్ గురుకుల పాఠశాలల ప్రిన్సిపాళ్లు, హెడ్‌మాస్టర్లు, స్పెషల్ ఆఫీసర్లతో కలెక్టరేట్ ఆడిటోరియంలో శనివారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. వారి హాస్టళ్లు, పాఠశాలల పరి స్థితి, సమస్యలను సమస్యలను తెలుసుకున్నారు. కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడు తూ, ఇటీవల కాలంలో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయని, ప్రభుత్వ విద్యాసంస్థలకు అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించడం జరిగిందని అన్నారు. ఉన్నత విద్యార్హతలు కలిగిన ఉపాధ్యాయులు, అధ్యాపకులు కూడా అందుబాటులో ఉన్నారని చెప్పారు. ఈ మార్పులు పరీక్షా ఫలితాల్లో కూడా కనిపించాలని, ప్రయివేటు విద్యాసంస్థలను తలదన్నే విధంగా, ప్రతీ సంక్షేమ వసతిగృహంలో టెన్త్, ఇంటర్ శతశాతం ఉత్తీర్ణత సాధించాల్సిందేనని స్పష్టం చేశారు. విద్యాసంవత్సరం ప్రారంభం నుంచే ఈ మేరకు తగిన ప్రణాళికను తయారుచేసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు విద్యతోపాటు, వారి ఆరోగ్యంపైనా దృష్టి పెట్టాలని, రక్తహీనత ఉన్నవారికి అవసరమైన పోషకా హారం, మందులను అందించాలన్నారు. కౌమార బాలికలకు వివిధ అంశాలపట్ల అవగాహన కల్పించాలన్నారు. కేవలం చదువులోనే కాక క్రీడలు, సాంస్కృతిక అంశాలు విద్యార్థుల్లో దాగిఉన్న నైపుణ్యాన్ని గుర్తించి, దానికి పదును పెట్టేందుకు కృషి చేయాలని, వ్యక్తిత్వ వికాశంపై దృష్టి పెట్టాలని కోరారు. విద్యార్థులకు అంది స్తున్న భోజనంలో నాణ్యత లోపిస్తే సహించేది లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆహారం విషతుల్యం కావడం, ఆహారంలో నాణ్యతాపం, లేక సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఏ ఒక్క విద్యార్థి కూడా అస్వస్థతకు గురైనా తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భోజన నాణ్యతను పరిశీలించేందుకు ప్రతీ విద్యాసంస్థలో కమిటీలను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. విద్యార్థుల చదువు, ఆరోగ్యం విషయంలో రాజీపడేది లేదని స్పష్టంచేశారు. ఫిర్యాదులు ఉన్న కాంట్రాక్టర్లను తొలగించి, నాణ్యమైన సరుకులను సరఫరా చేసే వారికే కాంట్రాక్టులు కేటాయించాలని ఆదేశించారు. త్వరలో విద్యాసంవత్సరం ప్రారంభం కాబో తుందని, ఆరోజు నాటికి అన్ని వసతిగృహాలు, సంక్షేమ పాఠశాలలు పరిపూర్ణంగా సిద్ధంచేయాలని ఆదేశించారు. సంక్షేమా ధికారులు, ప్రిన్సిపాళ్లు, స్పెషల్ ఆఫీసర్లు వ్యక్తిగతంగా ప్రతీ పరిశీలించి, సిద్ధం చేయాలని సూచించారు. త్రాగునీరు, మరుగుదొడ్లు, కిచెన్ షెడ్లు, విద్యుత్‌కు సంబంధించిన అంశాలను పరిశీలించి, సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్, డిఇఓ లింగేశ్వరరెడ్డి, సాంఘిక సంక్షేమాధికారి పివి రత్నం, జిల్లా బిసి సంక్షేమాధికారి ఎం.యశోధ నరావు, గిరిజన సంక్షేమాధికారి చంద్రశేఖర్, అంబేద్కర్ గురుకులాల జిల్లా సమన్వయాధికారి చంద్రావతి, ఇతర శాఖల అధికారులు, యాజమాన్యాల విద్యాసంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

29న నగరంలో భారీ ద్విచక్ర వాహన ర్యాలీ

పండగ వాతావరణంలో కోలగట్ల జన్మదినోత్సవం
వైఎస్సార్సీపీ నియోజకవర్గ నాయకుల వెల్లడి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నాలుగేళ్ల వైఎస్సార్ సీపీ సంక్షేమ పాలనకు మద్దతుగా, మా నమ్మకం నువ్వే జగన్ నినాదంతో ఈనెల 29న నగరంలో భారీ ద్విచక్ర వాహన ర్యాలీ చేపడుతున్నట్లు వైసీపీ విజయనగరం నియోజకవర్గ నాయకులు వెల్లడించారు. శనివారం ఏపీ శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి నివాసం వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎంపీపీ మామిడి అప్పలనాయుడు, మండల పార్టీ అధ్యక్షులు నడిపేన శ్రీనివాసరావు, నగర జోనల్ ఇన్చార్జులు బొద్దాన అప్పారావు, డాక్టర్ వీఎస్ ప్రసాద్ తదితరులు మాట్లాడారు. ఆ రోజున ఉదయం 9 గంటలకు శాసనసభ ఉపసభాపతి కోలగట్ల నివాసం నుంచి ద్విచక్ర వాహన ర్యాలీ ప్రారంభమై, సీఎంఆర్ సమీపంలోని వైఎస్సార్ సర్కిల్ వరకు కొనసాగుతుందని ప్రకటించారు. పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు

తమ నాయకుడు, ఏపీ శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి జన్మదినోత్సవాన్ని పండగ వాతావరణంలో, పూర్తిగా సేవా కార్యక్రమాలతో నిర్వహిస్తున్నామని నాయకులు తెలిపారు. కోలగట్ల అంటే ప్రజా నాయకుడని.. ఆయనంటే ఒక నమ్మకం, భరోసా అని చెప్పారు. ఇందుకు నిదర్శనమే ఆయన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని దాదాపు 1,030 మంది స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేయడమన్నారు. ఆయన అభిమానులు, ప్రజలు సేవ కోసం ఎప్పుడూ ముందుంటారని చెప్పారు. ఈనెల 28న కోలగట్ల జన్మదినోత్సవం సందర్భంగా నగరంతో పాటు మండలంలో విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, అదే ఆయనకు తాము ఇస్తున్న కానుకగా పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 10 గంటలకు కోలగట్ల నివాసం వద్ద భారీ కేకు కట్ చేస్తున్నామని, అనంతరం వివిధ ప్రాంతాల్లో పేదలకు వస్త్ర దానం, గొడుగులు, చెప్పుల పంపిణీ, ఆస్పత్రులు, వృద్ధాశ్రమాల్లో రోగులకు, వృద్ధులకు రొట్టెలు, పండ్లు పంపిణీ, దేవాలయాల్లో పూజలు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. నాయకులు, అభిమానులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. తమ నాయకుడు నిండు నూరేళ్ల సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని, మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జోనల్ ఇన్చార్జిలు తమన్న శెట్టి, ఎస్వీవీ రాజేష్, ఎస్.బంగారు నాయుడు, దుబే, తవిటి రాజు, బోడసింగి ఈశ్వరరావు, జడ్పిటిసి సభ్యులు కెల్ల శ్రీను, యువజన విభాగం నాయకులు సుధీర్ అయ్యప్ప, తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సిసి క్యాంపును సందర్శించిన సత్యా విద్యాసంస్థల డైరెక్టర్ మజ్జి శశిభూషణ్ రావు

విశాలాంధ్ర -విజయనగరం టౌన్ : కోరుకొండ సైనిక్ స్కూల్లో మే 25 నుంచి జూన్ 3 వరకు నిర్వహిస్తున్న యాక్ట్-4 ఎన్‌సిసి క్యాంపు లో మూడవరోజులో భాగంగా, సత్యావిద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ్ రావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన ఎన్‌సిసి క్యాడెట్స్ కు జాతీయ సమైక్యత అనే అంశంపై ఉపన్యాసం ఇచ్చారు. కార్యక్రమంలో ఆయన ఎన్.సి.సి క్యాడెట్స్ కు కొన్ని కృత్యాల ద్వారా జాతీయ సమైక్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో కమాండర్ ఆఫీసర్ కల్నల్ ఏ.కే.నౌతియాల్, క్యాంప్ కమాండెంట్ కెప్టెన్ ఎమ్.సత్యవేణి, సుబేదార్ మేజర్ రామ్ దత్, సుబేదార్ మేజర్ డి.ఎస్.బౌదేల్, పి.ఐ. స్టాఫ్,500 మంది ఎన్. సి. సి క్యాడెట్స్ పాల్గొన్నారు.

రహదారి భద్రతపై అవగాహన

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో బొబ్బిలి నుంచి రాజాం వెళ్ళే జాతీయ రహదారిపై శనివారం పోలీష్ సిబ్బంది రోడ్డు సేఫ్టీ అవేర్నేష్ ప్రోగ్రామ్ నిర్వహిం చారు. బైక్ నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగ ఉండాలనీ అవగాహన కల్పించారు. సీ ఐ తిరుమలరావు మాట్లాడుతూ బండికి సంబందించిన సి.బుక్ మరియు పేపర్లు తప్పనిసరిగ ఉండాలనీ అన్నారు, డిపార్ట్మెంట్ నిబందనలు పాటించక పోతే చర్యలు తప్పవని అన్నారు. దీంతో పాటు రౌడీ సస్పెక్ట్స్ కు మంచిగ నడుచుకోవాలనీ సిఐ తిరుమలరావు అవగాహణ కల్పించారు. ఈ కార్యక్రమం లో సిఐ తో పాటు ఎస్ ఐ రమేష్ నాయుడు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తం : సీఐ

విశాలాంధ్ర-రామభద్రపురం : ఈ మధ్యకాలంలో సైబర్ నేరాలకు ఎక్కువమంది ప్రజలు బలవుతు న్నారని వాటిపై అప్రమత్తంగా ఉండాలని బొబ్బిలి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తిరుమలరావు అన్నారు. శనివారము స్థానిక పోలీస్ స్టేషన్లో మండల పరిధిలో ఉన్న 17 సచివాలయాలకు సంబం ధించిన మహిళా పోలీసులతో సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళా పిఎస్ లందరూ సచివాలయాల కే పరిమితం కాకుండా గ్రామాల్లో తిరుగుతూ ప్రజలకు ఇటీవల జరిగే సైబరు, దొంగతనాలు, ప్రమాదాలు, అనధికార చీటీలు తదితర వంటి వాటిపై అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాలలో అనధికార చీటీలు పేరుతో ప్రజలను ఎక్కువగా మోసాలకు గురి చేస్తున్నారని అలాంటి వారిపై ని ఘా పెట్టి స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ అప్పారావు, స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగ సంఘాల రిలే నిరాహార దీక్ష

విశాలాంధ్ర-తెర్లాం: తెర్లాం మండల కేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు శనివారం రిలే నిరాహార దీక్ష చేపట్టాయి. ప్రస్తుత ప్రభుత్వం కొలువుదీరినా నాటి నుండి నేటి వరకు ఉద్యోగులు వారు ఆశించిన విధముగా అనేక మేలు జరుగుతాయని రాజకీయ హామీగా పాదయాత్రలో చేసిన వాగ్దానాలన్నీ నెరవేరుతాయి అని యావత్తు ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక సంఘాలు ఎంతో ఆశగా ఎదురు చూశాయని తెలియజేశారు. కానీ ప్రభుత్వం మేలు చేయకపోగా ఉద్యోగస్తులకు చుక్కలు చూపిస్తుందని నెల నెల కనీసం జీతాలు కూడా రాకపోవటం దాచుకున్న సొమ్ము లోన్ రూపంలో ఇవ్వకపోయినా ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలు సకాలంలో నెరవేర్చకపోయినా డి ఎ లు ఇవ్వకపోయినా ఆర్థికపరమైన ఏరియర్స్ విడుదల చేయకపోయినా చప్పుడు చేయకున్నా హుకుం జారీ చేస్తుంది మరొక పక్క ఆర్థిక అంశాలు పరిష్కారంలో కూడా బాధ్యతలు ప్రదర్శించకుండా ప్రభుత్వ అన్ని శాఖల్లోని ఉద్యోగుల ప్రయోజనాలను గాలికి వదిలేసి ప్రకటించిన ఐ ఆర్ కంటే తక్కువ ఫ్రీట్మెంట్ ఇచ్చిన ప్రభుత్వంగా చరిత్రపుటల్లో నిలిచిపోయింది. అయితే మరి ఏం చేయాలి ఊరుకోమంటారా ఉద్యమించమంటారా అంటూ శనివారం తెర్లాం మండల కేంద్రము తాసిల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజయనగరం జిల్లా ఉద్యోగ సంఘాల ప్రెసిడెంట్ పి రామచంద్రరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఉద్యోగ సంఘాల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్క రించాలని డిమాండ్ చేశారు, వారి డిమాండ్లలో ప్రధానమైనవి సి పి ఎస్ ను రద్దు పరిచి ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలి. ప్రతి నెల 1వ తేదీనే జీతభత్యాలు చెల్లించేలా చట్టం చేయాలి. అన్ని శాఖల్లో డీఎస్సీ ద్వారా నియమితులైన కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ రైస్ చేయాలి ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు మెరుగైన జీతాలు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు అంతేకాకుండా 11వ పి ఆర్ సి అమల్లో ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాల్లో భాగంగా ఆర్థికపరమైన బకాయిలను డిఏ ఏరియాస్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విజయనగరం జిల్లా ఉద్యోగ సంఘాల ప్రెసిడెంట్ పి రామచంద్రరావు, అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీ సీతబాబు మరియు తెర్లాం మండల యూనిట్ ప్రెసిడెంట్ ఎం గంగు నాయుడు, వి సరస్వతి వైస్ ప్రెసిడెంట్, జాయింట్ సెక్రటరీ హైమావతి, యు టి ఎఫ్ జాయింట్ సెక్రెటరీ శంకర్రావు మరియు రిటైర్డ్ పెన్షనర్ అసోసియేషన్ అధ్యక్షుడు మజ్జి రమణ మండలంలోని వివిధ శాఖల నుంచి వచ్చిన ఉద్యోగులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రతి మొక్కను కాపాడుకుందాం

అటవీ, రవాణా శాఖ అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-కొమరాడ: ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని సోషల్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పివిఎస్ శాస్త్రి అన్నారు. మండలంలోని శనివారం విక్రాంపురం తదితర ప్రాంతాల్లో పర్యావరణాన్ని పరిరక్షిం చేందుకు కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ముందుగా ప్రజలకు పర్యావరణాన్ని పరిరక్షించుకునే సందర్భంలో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం రైల్వే గేట్ సమీపంలో వానదారులకు పలు సూచనలు సలహాలు చేసి పర్యావరణాన్ని పరిరక్షించుకునే భాగంలో కాలుష్య నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా రైల్వే గేట్లు వద్ద వాహనాలు నిలుపుదల చేసిన సమయంలో వాహనాల ఇంజన్లు ఆపివేయడంతో కొంత వాయు కాలుష్యంతో పాటు శబ్ద కాలుష్యం కొంతమేరకు నివారించవచ్చని అన్నారు. వాహనాలు అధిక సమయం నిలుపుదల చేసిన అప్పుడు వాహనాల ఇంజన్లో ఆపివేయడంతో వాయు శబ్ద కాలుష్యాన్ని నివారించవచ్చని తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరూ పాద పద్ధతులను అనుసరించి మొక్కలను పెంపుదల చేసి కాలుష్య నివారణకు బాధ్యత తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో పర్యావరణ పరిరక్షణకు పాత జీవన విధానాలను అలవాటు చేసుకుంటే ఉపయోగ కరంగా ఉంటాయని అన్నారు. ఇంటి పరిసరాలు గ్రామ పరిసర ప్రాంతాల్లో అత్యధికంగా వృక్షాలను నాటుకున్నట్లయితే చాలావరకు కాలుష్యాన్ని నియంత్రచ్చని అన్నారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వినియోగాన్ని ప్రజలు తగ్గించుకుంటే భవిష్యత్తులో మంచి వాతావరణం ఉంటుం దన్నారు. ఆదిశగా ప్రజలు ప్లాస్టిక్ వినియోగం పూర్తిగా నిషేధించేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొమరాడ అటవీశాఖ సెక్షన్ అధికారి ఎస్ గౌరీ శంకర్రావు, రవాణా శాఖ ఇన్స్పెక్టర్ శశి కుమార్, అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ రమేష్ ఆర్ టి విశాఖ సిబ్బంది రావణా శాఖ సిబ్బంది పాల్గొనే ప్రజలకు అవగాహన కల్పించారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జవహర్ లాల్ నెహ్రూ కు ఘన నివాలులు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారతదేశ మొదటి ప్రధాని భారతరత్న దివంగత పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 59వ వర్ధంతి వేడుకలను శనివారం నగర అధ్యక్షులు సుంకర సతీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరగడ రమేష్ కుమార్ మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూ దేశ ప్రజలకు ఎంతో మేలు చేశారని తెలియజేశారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని దేశ ప్రజలంతా మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎస్ శ్రీనివాసరావు, చంద్రశేఖర్, డి గురువులు, రాజు, రవణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం : ఎస్ఐ జనార్ధన రావు

విశాలాంధ్ర-వంగర : టూ వీ లర్లతో ప్రయాణించే వారు హెల్మెట్ ధరించ కుండా ప్రయాణించటం ప్రమాదకరమని, రహదారి భద్రత మన జీవితాలకు రక్షణ అని వంగర ఎస్.ఐ జనార్ధన రావు పేర్కొన్నారు. శనివారం వంగర పోలీసు స్టేషన్ నుండి మెట్టమగ్గూరు గ్రామం వరకూ జనార్ధనరావు, వారి సిబ్బంది,మోటారు వాహనాలు తో కలిసి హెల్మెట్ ధరించుకొని బైక్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ హెల్మెట్ వేసుకోకుండా ప్రయాణించడం చట్ట రీత్యా నేరం,ఎంతో ప్రమాదకరమని ఆయన అన్నారు. అదేవిదంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని తెలిపారు. బాధ్యత కలిగిన వారుగా వాహనాన్ని నడిపి ప్రమాద రహిత నిలవాలని ఆటోలలో స్కూలు విద్యార్థులు ప్రయాణించటం చాలా ప్రమాదకరమని చెప్పారు. పాఠశాల యాజమాన్యాలు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. డ్రైవర్లు డ్రైవింగ్ చేసేటప్పుడు చాలామంది నిర్లక్ష్యంగా సెల్‌ఫోన్‌తో డ్రైవింగ్ చేయడం వల్ల ఘోరమైన ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. చాలా వరకు రోడ్డు ప్రమాదాలు మానవ తప్పిదం వలన జరుగుతున్నాయన్నారు. డ్రైవింగ్ సమయంలో తమ కుటుంబాలను గుర్తుంచుకోవాలని తెలిపారు. బాధ్యతాయుతంగా క్రమశిక్షణతో డ్రైవింగ్ చేయడం వలన రోడ్డు ప్రమాదాలు చాలా వరకు నివారించవచ్చునని సూచించారు. డ్రైవింగ్ చేస్తున్నప్పుడు వాహనం ముందు దేవుడి ఫోటో కన్నా మీ కుటుంబ సభ్యులకు ఫోటో ఉంచుకోవడం శ్రేయస్కరమని సూచించారు.ఈ ర్యాలీలో ఎస్ ఐ,వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అన్నిశాఖలు సమన్వయంతో పనిచేయాలి : ఆర్డీవో హేమలత

విశాలాంధ్ర-పార్వతీపురం/బెలగాం: శ్రీశ్రీశ్రీ ఇప్పల పోలమ్మ అమ్మవారి పండుగ మరియు శ్రీశ్రీశ్రీ ఎర్ర కంచెమ్మ పండుగలను విజయవంతంగా నిర్వహించుటకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని రెవిన్యూ డివిజనల్ అధికారి కె. హేమలత తెలిపారు. ఈ నెల 28వ తేది నుండి 30వ తేదీ వరకు మూడురోజుల పాటు నిర్వహించే శ్రీశ్రీశ్రీ ఇప్పల పోలమ్మ మరియు శ్రీశ్రీశ్రీ ఎర్ర కంచెమ్మ గ్రామ దేవతల పండుగ సంధర్భంగా ఈ నెల 18వ తేదీన నిర్వహించిన సమావేశంలో చర్చించిన మంచినీరు సరఫరా, బందోబస్తు, విద్యుత్, ఊరేగింపు, దర్శనాలకు చేయవలసిన ఏర్పాట్ల అంశాలపై శాఖలవారీగా తీసుకున్న చర్యలను ఆర్.డి.ఒ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో జరిగిన సమావేశంలో సమీక్ష నిర్వహించారు. సమావేశంలో రెవిన్యూ డివిజనల్ అదికారి కె. హేమలత మాట్లాడుతూ ప్రజలు అధిక సంఖ్యలో హజరవుతున్నందున గత సమావేశంలో చర్చించిన అంశాల ప్రకారం శాఖల వారీగా పట్టణంలో కావలసిన మౌళిక వసతుల ఏర్పాటులో అన్ని ప్రభుత్వ శాఖలు, ఆలయ కమిటీ కలసి సమన్వయంతో పనిచేసి పండుగను విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. ప్రముఖులు, పాసులు జారీచేసిన వారి దర్శనాల సమయంలో సామాన్య భక్తుల దర్శనాలకు అంతరాయం కలిగించకూడదన్నారు. పండుగలో శాఖల వారీగా చేపట్టిన పనులను గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ అదికారులు పండుగ మూడు రోజులు విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. స్థానిక తహశీల్దారు ముఖ్యుల దర్శనాలకు ఏర్పాట్లు చూసుకోవాలని తెలిపారు. రోడ్లు భవనాల శాఖ రథాలు తిరిగే రూట్లలో రోడ్డు రిపేర్లు, పార్కింగు, రవాణా సదుపాయాలు, వైద్య శిభిరాలు ఏర్పాట్లపై రెవిన్యూ డివిజనల్ అదికారి సమీక్ష చేశారు. మున్సిపల్ కమీషనరు జె. రామ అప్పలనాయుడు మాట్లాడుతూ మంచినీరు సరఫరా కొరకు తోటపల్లి రిజర్వాయరు నుండి నీరు విడుదల చేయడమైనదని, శానిటేషను పనులు పంచాయతీరాజ్, మునిసిపల్ శాఖలు కలిసి ఏర్పాట్లు చేస్తున్నామని, పండుగ మూడురోజులు మంచినీటి సరఫరా అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, శివారు ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీరు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. పంపుహౌస్ వద్ద కరెంటు యిబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసామని, శానిటేషనుకు అవసరమైన అదనపు సిబ్బందిని తీసుకురావడం జరిగిందని కమీషనరు తెలిపారు. పోలీసు సర్కిల్ ఇన్ స్పెక్టరు కృష్ణారావు మాట్లాడుతూ బందోబస్తుకు సంబంధించి అదనపు సిబ్బందిని నియమించామని, ఊరేగింపు రూటు, సాధారణ ప్రజల ఆలయ దర్శనాలు, ముఖ్యుల దర్శనాలలో యిబ్బందులు లేకుండా పోలీసు అధికారులు పర్యవేక్షణ జరుగుతుందని, పండుగ నిర్వాహకులు అందించిన ఊరేగింపు రూటుమ్యాపు ప్రకారం సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. సమావేశంలో ఉత్సవ కమిటీ సభ్యులు బెలగాం జయప్రకాష్ నారాయణ (జయబాబు), బార్నాల సీతారాం, గొర్లి వెంకటరమణ, ఎండోమెంటు, వైద్య ఆరోగ్య, విద్యుత్, రోడ్లు భవనాలు, ఎక్సైజ్, రవాణా ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.